# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 1 | డిసెంబర్ | 2024 | పేజీలు : 20


## మల్లంపల్లి ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చిన గొప్ప నేత రేవంత్ రెడ్డి

గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి

ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క, డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్



2 లో

# ఫెంగల్ తుఫానుతో రైతుల్లో ఆందోళన



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు

టార్పాలిన్ కవర్ల కోసం రైతుల పరుగులు

పంట చేతికందే సమయంలో రైతుల పరేషాన్

గణపురం రూరల్, నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి వ్యవసాయ సీజన్ కూడా వరి రైతులకు కలిసి రావడం లేదు గత వ్యవసాయ సీజన్ లో కూడా భారీ వర్షాలతో రైతులు అతలాకుతలమయ్యారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం తడిసి ముద్దయి భారీ నష్టం వాటిల్లింది. మళ్లీ ఫెంగల్ తుఫానుతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గత వారం రోజులుగా వరి కోతలు ఊపందుకున్నాయి. ధాన్యం ఇప్పుడిప్పుడే కొనుగోలు మిగతా 2లో..



# వాళ్లది ఆరాటం వీళ్లది ఆపే ప్రయత్నం

గోదావరి తీరం వెంట పోలీసుల నిఘా

డిసెంబర్ 2 నుంచి పిఎల్‌జి వారోత్సవాలు

అప్రమత్తమైన పోలీసులు

తాడ్వాయి నవంబర్ 29మేజర్ న్యూస్ సూర్య : ఉమ్మడి కరీంనగర్ జిల్లా మల్హార్ మండలంలో కొయ్యూరు అటవీ ప్రాంతంలో 1990 డిసెంబర్ 2న జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టులు అప్పటి పీపుల్స్ వార్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు నల్ల ఆదిరెడ్డి,ఎర్రం రెడ్డి ,సంతోష్ రెడ్డి ఉత్తర తెలంగాణ కార్యదర్శి శీలం నరేష్ నేల కొరిగారు. వీరి జ్ఞాపకార్థం 2000 డిసెంబర్ 2 నుంచి మావోయిస్టు పార్టీ ప్రతి ఏటా పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పి ఎల్ జి ఏ వారోత్సవాలు నిర్వహిస్తుంది .అమరుల త్యాగాల గుర్తుకు రామగిరి మండలం బేగంపేటలో 2004లో నవంబర్ 13న స్మారక స్తూపం నిర్మించింది. మృతుల కుటుంబ మిగతా 2లో..

# క్షిపణి సాంకేతిక రంగంలో ... ప్రపంచంలోనే అగ్రగామిగా భారత్



5 లో

దేశవ్యాప్తంగా 15 విద్యా సంస్థల్లో 15 డిఆర్‌డిఓ అకడమిక్ సెంటర్స్‌ను ప్రారంభించాం

డిఆర్‌డిఓకు ఉజ్వల భవిష్యత్తు

డిఆర్‌డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక

ఘనంగా ప్రారంభమైన ఐఏఎల్ రాష్ట్ర మహాసభలు




2 లో

## మల్లంపల్లి ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చిన గొప్ప నేత రేవంత్ రెడ్డి

**గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి**

**ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క, డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్**



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా మల్లంపల్లి మండల ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చుకున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శ్రీ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కొనియాడారు. శనివారం హైదరాబాదులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసిన మంత్రి సీతక్క, డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ములుగు నియోజకవర్గంలో నూతనంగా మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసి స్థానిక ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఎన్నికల సమయంలో టిపిసిసి అధ్యక్షుడి హోదాలో పాదయాత్ర సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించడం హర్షనీయమన్నారు. అంతే కాకుండా ములుగు నియోజకవర్గ పర్యాటక ప్రాంత అభివృద్ధి కోసం రామప్ప అభివృద్ధికి 73 కోట్ల 47 లక్షల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులను మంజూరు చేయించి ములుగు నియోజకవర్గ పర్యాటక ప్రాంత అభివృద్ధికి కృషి చేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు ఐటీడీఏ ల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, గిరిజనుల అభ్యున్నతి, సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉన్న పట్టుదలకు ప్రేమకు నిదర్శనం అని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# వాళ్లది ఆరాటం వీళ్లది ఆపే ప్రయత్నం



మొదటి పేజీ తరువాయి..

సభ్యులతో ఆవిష్కరించింది.కొయ్యూరు ఎన్కౌంటర్ జరిగి డిసెంబర్ రెండవ తేదీ నాటికి పాతికేళ్లు నిండుతున్న సందర్భంగా మావోయిస్టు పార్టీకి ఉనికి చాటుకుంటుండగా పోలీసులు అత్యంత అప్రమత్త మైనట్లు సమాచారం.

### ఉనికి లేకుండా చేసేందుకు..

మావోయిస్టు పార్టీ ఉద్యమంలో పనిచేసిన అమరులైన ప్రతి ఒక్కరికి ప్రజా క్షేత్రంలో నివాళులు అర్పించేందుకు నక్సల్స్ ఏటా ప్రయత్నిస్తూనే ఉన్నారు. అయితే వారి ఉనికి కనుమరుగు చేసేందుకు పోలీసులు ముందస్తు ముకు తాడు వేస్తూ వస్తున్నారు. ఇది రెండు దశాబ్దాలుగా ఆనవాయితీ వస్తుంది .మావోయిస్టులు మహారాష్ట్ర, చతిస్గడ్ రాష్ట్రాలు ఉండడం ఆ రాష్ట్రాల పరిధిలో గోదావరి ప్రాణహిత నది తీరాల్లో మావోయిస్టు కార్యకలాపాలు నిర్వహిస్తూ వస్తుంది .అయితే పాతికేళ్లకు పైగా కరీంనగర్ తూర్పుఅగ్ర నేతలు మరణించి పాతికేళ్లు అవుతున్న క్రమంలో అమరులను స్మరిస్తూ వారోత్సవాలు నిర్వహించే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.ఉనికిని భగ్నం చేసేందుకు సరిహద్దు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో నిఘా వ్యవస్థను పటిష్టం చేశారని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తమైనట్లు సమాచారం.

### అటవీ గ్రామాలపై ప్రత్యేక నిఘా ...

ములుగు జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలైన ఏటూరు నాగారం, మంగపేట ,తాడువాయి, వాజేడు ,వెంకటాపూర్ , కన్నాయిగూడెం,పేరూరు వంటి వాటిపై ప్రత్యేక నిగా పెట్టారు. సరిహద్దులో తలదాచుకునే అవకాశాలు అనుమానాలు ఉన్నాయి .ఈ క్రమంలో మావోయిస్టులను సులభంగా అడ్డుకునేందుకు పోలీసులు ముందుగానే నిఘా తీవ్రతరం చేశారు.రాత్రివేళ మావోయిస్టులు సముద్ర తీరం దాటి రాకపోకలు సాగించే అవకాశం ఉందని భావిస్తూ పోలీసులు ఆప్రాంతాలపై కన్నేసి ఉంచుతున్నారు. గ్రామాల్లోకి వెళ్లి అపరిచితులు వస్తే సమాచారం అందించాలని పల్లెలకు ఎల్లప్పుడూ సూచిస్తూనే ఉంటారు.వారోత్సవాలు వేల నిఘాలు మరింత పెంచే అవకాశం ఉంది ఉనికిని చాటుకునేందుకు మావోయిస్టులు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ఎవరికి వారే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం.అయితే వారోత్సవాలు సందర్భంగా మావోయిస్టులు అడ్డుకట్ట వేసేందుకు ఎవరికి వారే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి**

**జస్టిస్ నగేష్ భీమపాక**

**ఘనంగా ప్రారంభమైన ఐఏఎల్ రాష్ట్ర మహాసభలు**






హనుమకొండ , నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైనదని, రాజ్యాంగ పరిరక్షణ అందరి సమిష్టి బాధ్యత అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక అన్నారు. శనివారం హనుమకొండలోని స్థానిక కాకతీయ హరిత హోటల్ లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర రెండవ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలుత మహాసభల ప్రాంగణంలో ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు ఐఏఎల్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ప్రారంభమైన రాష్ట్ర మహాసభలకు ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక హాజరయ్యారు. ఈ సందర్భంగా 'భారత రాజ్యాంగం ఉద్దేశాలు' అనే అంశంపై జస్టిస్ నగేష్ బీమపాక మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం సిద్ధించాయని, ఎంతో మంది మహానుభావులు దేశాన్ని, రాజ్యాంగాన్ని ముందుకు నడిపించారని అన్నారు. మన దేశ రాజ్యాంగం 75 ఏళ్లు గడిచినా పటిష్ఠంగా ఉందని, సాంఘిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం లక్ష్యాలుగా నమ్మకం, విశ్వాసం, వ్యక్తి స్వేచ్ఛ మన రాజ్యాంగం గొప్పతనం అన్నారు. రాజ్యాంగం పీఠికలో ఉన్న లక్ష్యాలను అమలు, అందరికీ సమాన హక్కులు అందించడంలో సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. దేశ పౌరులుగా మనం హక్కులతో పాటు మన బాధ్యతలను కూడా గుర్తెరగాలని సూచించారు. సోషల్ మీడియా వచ్చిన తరువాత ఏ వ్యక్తి వ్యక్తిగత జీవితం తన చేతిలో లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరు ఎవరి గురించి ఏదైనా మాట్లాడవచ్చుననే స్థాయికి భావ ప్రకటన స్వేచ్ఛ చేరుకుందన్నారు. ప్రజలు తమ హక్కులనే గుర్తిస్తున్నారు కాని, బాధ్యతలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వారు ఏమిచ్చారోనని ఆలోచించకుండా దేశం తనకేం ఇచ్చిందని ఆశిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో రాజ్యాంగం పరిరక్షణకు, ప్రజల హక్కుల రక్షణ కొరకు న్యాయవాదులు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. మహాసభలలో తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ. నరసింహా రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఐఏఎల్ ప్రతిష్టాత్మక సంస్థ అని, ఎంతోమంది పోరాటాల ఫలితంగా ఏర్పడిందని, ఈ మహాసభలలో న్యాయవాదుల సమస్యల పై చర్చించి తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ కృషి చేస్తుందని అన్నారు ఈ సందర్భంగా ఇండియన్ లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ మహాసభలలో సౌహార్ద సందేశం ఇస్తూ న్యాయవాదుల సమస్యల పై రానున్న రోజుల్లో కలిసి ముందుకు సాగుతామన్నారు. మహాసభల్లో ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ మురళీధర, రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు, రిసెప్షన్ కమిటీ చైర్మన్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, ఐఏఎల్ నాయకులు, న్యాయవాదులు ఏవి. క్రిష్ణారావు, బొమ్మ గాని శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి బీమనాథ్ శ్రీనివాస్, ఐయిపోస్ జాతీయ కార్యదర్శి కేవిఎల్, హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రమేష్ బాబు, జీవన్ గౌడ్, ఐఏఎల్ నాయకులు ఎం. ఆదిరెడ్డి, జయ శ్రీనివాస్, ఓరుగంటి శేషగిరిరావు, మాధవరావు, లతీఫ్, రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభలలో ఇటీవల ఏఐబీఈ పరీక్షలలో ముందంజలో నిలిచిన ఐదుగురిని జస్టిస్ నగేష్ బీమపాక శాలువాతో సత్కరించి క్రిమినల్ లా పుస్తకాలను అందజేశారు.

# పౌర హక్కుల పై అవగాహన సదస్సు



## ఎస్సీ ఎస్టీ హక్కులను తెలియజేసిన డిప్యూటీ తాహసిల్దార్ ప్రభావతి

శాయంపేట, నవంబర్ 30, ( సూర్య న్యూస్) : మండలంలోని పత్తిపాక గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి కులాల హక్కులను తెలియజేస్తూ వారికి అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టి కులాల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కులాల్లో అంటరానితనం, కుల వివక్ష లేకుండా చూ డడమే పౌర హక్కుల సదస్సు ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువలు సరిగా లేవని, వీధిలైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామంలో గుడుంబా, బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉన్నాయని, యువత ముందుకు బానిసై కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని తెలియజేశారు. దీంతో సదస్సులో పాల్గొన్న ఎస్త్సై ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గుడుంబాను నిర్మూలించి బెల్ట్ షాపులు మూయించి వేస్తానని, వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో ఫణి చంద్ర మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని, ఎస్సీ కాలనీలో వెలగని వీధిలైట్లు తక్షణమే వెలిగేలా చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బిక్షపతి, ఆర్డై లు రమేష్ కుమార్, రమేష్, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది సత్యం ,నాగరాజు,శంకర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అటవీ గ్రామాలలో విస్తృతంగా పోలీసుల తనిఖీలు

## ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్

ఏటూరునాగారం. నవంబర్ 30.మేజర్ న్యూస్ సూర్య. మారుమూల ఏజెన్సీ గ్రామీణ అటవీ ప్రాంతాలలో శనివారం ఎస్త్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ప్రత్యేక బలగాలు మోహరించి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 2 నుండి 8 వరకు మావోయిస్టుల వారోత్సవాలను తిప్పికొట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా అప్రమతమైన పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు అడవి గ్రామాలు గుత్తి కోయ గూడా లపై నిఘ నూ మరింత పటిష్టం చేశారు. వాహన తనిఖీల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే వారి యొక్క వివరాలు సేకరించి గుర్తింపు కార్డులు పరిశీలించి. అనుమానాస్పద వ్యక్తులను విచారించి. వాహన పత్రాలు. డ్రైవింగ్ లైసెన్స్ తనిఖీ చేస్తున్నారు. త్రిబుల్ రైడింగ్ ప్రమాదకరంగా అతివేగంగా వాహనాలు నడపరాదని. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల్లో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సి ఆర్ పి ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.









## వర్చువల్ విధానం ద్వారా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్30,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబ్ నగర్ జిల్లాలో జరుగుతున్న రైతుల పండుగ,మన పండుగ తెలంగాణ పండుగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. వర్చువల్ విధానం ద్వారా పట్టణంలోని ఏటిగడ్డతండ రైతువేదిక నుండి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిలు, ఏ.శ్రీనివాసరావు, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మోహన్, రైతులు ఏసవెల్లి లింగన్న, బెల్లంకొండ యాకమ్మ, గోవర్ధన్ రెడ్డి, కేలోతు వెంకన్న, దేవవల్లి ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళి అర్పించిన రాష్ట్ర మాజీ ఆగ్రోస్ చైర్మన్ నాగుర్ల



రేగొండ,నవంబర్30(మేజర్ న్యూస్ సూర్య): మండలం కేంద్రంలోని పోచంపల్లి గ్రామంలో సీనియర్ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మడికంటి మహేందర్ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ఆగ్రోస్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మహేందర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హింగే మహేందర్,లెంకల శ్రీనివాస్ రెడ్డి,జూపాక భాస్కర్,వంచనగిరి వీరేశం, గుర్రాల సుమన్ రెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి, జూపాక శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పై అందరూ అవగాహన కలిగి ఉండాలి




రాయపర్తి,నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య):పౌర హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ ఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల దినోత్సవం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేనని ఎవరి హక్కులకు భంగం కలిగించొద్దని అన్నారు. రాజ్యాంగబద్ధంగా అందరూ సమాన హక్కులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శి విజేందర్,తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను భద్రపరిచిన గోదాములను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఇంచార్జి ఆదనవు కలెక్టర్ విజయలక్ష్మి తో కలసి తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధా రణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య:డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని జీ6, జీ5, ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన బచ్చన్నపేట మండల సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆన్ లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఎవ రెవరు ఎన్ని ఫారం లు నమోదు చేశారు, ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేసారు అని డేటా ఆపరేటర్ లను కలెక్టర్ అడిగి వివరాలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు చేయరాదన్నారు. ప్రతి కుటుంబం సమగ్ర వివరాలను క్షుణ్ణంగా, సజావుగా నమోదు చేయాలని సూచించారు.

### ప్రజా పాలన విజయోత్సవం నిర్వహించేందుకు

# అన్ని ఏర్పాట్లు చేయాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: ఈరోజు నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను అదేశించారు.ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు, ఆదివారం జరుగనున్న ప్రజా పాలన విజయోత్సవ వేడుక కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలు విద్యుద్దీ కరణ తదితర అంశాలపై శనివారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వేతర సంస్థలను విద్యుద్ధికరణ చేయాలని ఆదేశించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలో ని ప్రధాన కూడళ్లను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు సుభాష్ నగర్ కాలనీలోని, సింగరేణి కమ్యూనిటీ హాలులో తెలంగాణ సంగీత నాటక



అకాడమీ ఆధ్వర్యంలో జరుగనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు చేసిన కార్యక్రమాలను డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫెంగల్ తుఫానుతో రైతుల్లో ఆందోళన



గణపురం రూరల్, నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి వ్యవసాయ సీజన్ కూడా వరి రైతులకు కలిసి రావడం లేదు గత వ్యవసాయ సీజన్ లో కూడా భారీ వర్షాలతో రైతులు అతలాకుతలమయ్యారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం తడిసి ముద్దయి భారీ నష్టం వాటిల్లింది. మళ్లీ ఫెంగల్ తుఫానుతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గత వారం రోజులుగా వరి కోతలు ఊపందుకున్నాయి. ధాన్యం ఇప్పుడిప్పుడే కొనుగోలు కేంద్రాలకు చేరుతుంది, ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉండడం వల్ల రైతులు ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. ఈ క్రమంలో తుఫాన్ తో మబ్బులు రావడంతో పాటు శుక్రవారం సాయంత్రం చిరుజల్లులు పడ్డాయి. దీంతో రైతులు ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్ కవర్ల కోసం పరుగులు పెట్టారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఆకాశం మేఘావృతమై ఉండడంతో పాటు వర్షం సూచన ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో వారం రోజుల్లో వరి కోతలు పూర్తికానున్న దశలో తుఫాను రావడం రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.



## క్షిపణి సాంకేతిక రంగంలో ...

# ప్రపంచంలోనే అగ్రగామిగా భారత్

కాజీపేట, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య, క్షిపణి సాంకేతిక రంగంలో భారత దేశం ప్రపంచంలో అగ్రగ్రామి దేశంగా ఉన్నామని డిఆర్ డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ అన్నారు. నీట్ వరంగల్ 22 స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా డిఆర్ డి ఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ ముఖ్య అతిథిగా హాజరై1875 మంది విద్యార్థులకు డిగ్రీలు అందచేశారు.ఇన్ స్టిట్యూట్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించారు. ప్రొఫెసర్ బిద్యధర్ సుబుద్ది కాన్వొకేషన్ నివేదికను సమర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన డిఆర్ డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ డిఆర్ డిఓ లో నా మొదటి బాస్ నిట్ వరంగల్ కు చెందిన పూర్వ విద్యార్థి. ఆయన మార్గ దర్శకత్వం వల్లే నేను ఈ రోజు ఇక్కడ ఉన్నానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ మాన్ కొం డయ్యాను గుర్తు చేసుకున్నారు. మీ విద్యాభ్యాస్యం ఈ రోజుతో ముగియదని నేర్చుకోవడం ఎప్పుడు ముగియదన్నారు. మీరు మీ కార్యాలయంలోకి ప్రవేశం చినప్పుడు ఎల్లప్పుడూ జ్ఞానం కోసం ఆకలితో ఉండాలని, మీరు విజయం సాధించాలను కుంటే మీ నైపుణ్యాలను నిరంతరం నేర్చుకోవాలన్నారు. డిఆర్ డిఓ 1958 లో ఏర్పడిందని రక్షణ మంత్రిత్వ శాఖ యొక్క ఆర్ అండ్ డి విభా గమన్నారు.



డిఆర్ డిఓ దేశ వ్యాప్తంగా 15 డిఆర్ డి ఓ అకడమిక్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ని ప్రారంభించామని తెలిపారు. డిఆర్ డిఓ కి ఉజ్వలంగా భవిష్యత్తు ఉందని చెప్పారు. భారత దేశాన్ని అభివృద్ది చెందిన దేశంగా మార్చడంలో మీ తరం ముందుంటుందని తెలిపారు. గ్రాడ్యుయేట్ లను, పతక విజేతలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నీట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.





## వరంగల్ ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం

# వ్యవస్థాపన దిశగా ప్రత్యేక కార్యక్రమం

వరంగల్, నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ లోని ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'ఇన్ స్పిరేషన్ టు ఎంటర్ ప్రిన్యూవర్ షిప్' మాస్టర్ క్లాస్ కార్యక్రమాన్ని తమ మడికొండ కార్యాలయంలో నిర్వహించింది సైయెంట్. డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రిన్యూవర్ షిప్ (బీవీఆర్ సైంట్) సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సైయెంట్ ఫౌండేషన్ పేర్కొంది. 25కు పైగా ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 120కి పైగా విద్యార్థులతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు సైయెంట్ బృందం పేర్కొంది.యువ ఇంజనీరింగ్ విద్యార్థులను వ్యవస్థాపన దిశగా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంతో సృజనాత్మకతతో కూడుకున్న ఈ సెషన్ సరికొత్త ఆలోచనలను, ప్రాక్టికల్ టూల్స్ ను, వ్యూహాలను అందించి విద్యార్థులు వ్యవస్థాపక వెంచర్ల ఏర్పాటు భవిష్యత్తుగా ఎంచుకునేలా ప్రోత్సహించింది. నిపుణుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సెషన్ లో ఆలోచన మరియు డిజైన్ థింకింగ్ తో కూడిన రూపకల్పన, బిజినెజ్ ప్రణాళిక మరియు వ్యూహరచన, వనరులను కనుగొనడం, వ్యవస్థాపనలో నాయకత్వం వంటి అంశాల గురించి చర్చించారు. నిజజీవితంలో వ్యవస్థాపక రంగంలో విజయం సాధించిన వారి గురించి విద్యార్థులకు చెబుతూ.. అవకాశాలనూ ఎలా అందిపుచ్చుకోవాలి, సృతనాత్మకంగా పరిష్కారాలను ఎలా కనిపెట్టాలి, సుస్థిర వ్యాపార నమూనాలను ఎలా నిర్మించాలి వంటి అంశాలను గురించి వివరించారు.ఈ సందర్భంగా బీవీఆర్ సైంట్ సీఈఓ డాక్టర్ సుధాకర్ పొటుకుచ్చి, డాక్టర్ సుధాకర్ పొటుకచ్చి,




సీఈఓ బీవీఆర్ సైంట్.లు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడానికి, అవకాశాలను సృష్టించడానికి ఇంజనీరింగ్ ఒక ప్రక్రియ లాంటింది. ఇది సాంకేతిక నైపుణ్యాలకు మాత్రమే సంబంధించింది కాదు, సమస్యల పరిష్కారానికి సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చే ఒక పదునైన ఆలోచనకు దారి వేసేది. యువ విద్యార్థులల్లో వ్యవస్థాపక ప్రోత్సాహాన్ని నింపాలనేదే మా బీవీఆర్ సైంట్ యొక్క లక్ష్యం. సాధారణ ఆలోచన దాటి పెద్ద పెద్ద సమస్యలకు పరిష్కారం చూపే మార్గదర్శకులుగా వారు నిలవాలనేదే మా ఆశ. సృజనాత్మకత మరియు రూపకల్పన పట్ల అభిరుచిని పెంచితే తర్వాత తరం ఇంజనీర్లను సాంకేతికత, వ్యాపార మరియు సమాజంలో అగ్రగామిగా తయారు చేయవచ్చు. సైయెంట్ ఫౌండేషన్ యొక్క దాతృత్వ సేవలు.. ప్రాథమిక విద్య, జీవనోపాధి నైపుణ్యాలు, డిజిటల్ అక్షరాస్యత, సృజనాత్మకత మరియు వ్యవస్థాపక నిర్మాణ సామర్థ్యం, కమ్యూనిటీ డెవలప్మెంట్, ఆరోగ్య సంరక్షణలో గణనీయమైన మార్పులు తీసుకురావడంలో తోడ్పడ్డాయి. సైయెంట్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా 33 ప్రభుత్వ పాఠశాలలకు సహాయం చేస్తుంది. ఫలితంగా దాదాపు 21,000 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో సహాయ పడుతోంది. అయితే.. ఈ ఫౌండేషన్ ద్వారా సహాయం పొందుతున్న పాఠశాలల్లో దాదాపు 22 స్కూల్స్ తెలంగాణలోనే ఉండటం గమనార్హం. ఈ ఫౌండేషన్ చొరవతో సైయంట్ స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి గ్రామీణ మరియు పట్టణ నిరుద్యోగ మహిళలకు సాధికారత కల్పిస్తోంది. 10,000 మంది మహిళలు సరైన శిక్షణతో ఇప్పటికే స్థిరమైన జీవనోపాధి పొందారు. ప్రతి ఏటా దాదాపు 2,000 మంది మహిళలు, విద్యార్థినులు ఉపాధి పొందుతున్నారు అని అన్నారు.





## జిల్లాలో రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ విశ్వేశ్వరరావు పర్యటన

### ప్రభుత్వ వసతి గృహాల్లోని పరిస్థితులపై అధ్యయనం



హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ విశ్వేశ్వర రావు హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలలోని పరిస్థితులను అధ్యయనం చేయుటకు వచ్చారు. అధ్యయనంలో భాగంగా కలెక్టరేట్లో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా అధికారులతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను అధికారులను వసతి గృహాలలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వంట మొత్తం చాలా వసతి గృహాలలో కట్టెల పొయ్యి మీదనే చేస్తున్నట్లు, ప్రత్యేకమైన వంటగదిని ఏర్పాటు చేయాలని, వంట గ్యాస్ సౌకర్యాన్ని కల్పించాలని అధికారులు సూచించారు. కలెక్టర్ వసతిగృహాలలోని పరిస్థితులను విద్యా కమిషన్ మెంబర్ కు సవివరంగా వివరించారు. హాస్టల్స్ లోని ఫుడ్ కమిటీలలో విద్యార్థులను కూడా మెంబర్గా నియమించి నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మురళీధర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీలత,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమ కళ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 నుంచి 9 వరకు ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 30 (మేజర్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లతో డిసెంబర్ 1 నుండి 9వ తేది వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి రోజువారీ నివేదికల డాక్యుమెంటరి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్ధికరించాలని అన్నారు. డిసెంబర్ 1న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా, వ్యాసరచన పోటీల, నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్ , జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



## విద్య,వైద్యం కు పెద్దపీట

### లబ్ధిదారులకు సిఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం గీసుగొండ మండల కేంద్రంలోని కోనయామకుల రైతు వేదికలో 46 మంది లబ్ధిదారులకు రూ 15 లక్షల 68వేల విలువగల ముఖ్య మంత్రి సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందని అన్నారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని




అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో తహాసిల్దార్ రియాజుద్దీన్,ఎంపీడీవో కృష్ణవేణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య,పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి,16 డివిజన్ అధ్యక్షులు ధూపాకి సంతోష్,కొమ్ము శ్రీకాంత్, నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## తపాల శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### పోస్టల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్

కాటారం, నవంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: తపాలా శాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంథని డివిజన్ పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని శంకరం పల్లి గ్రామపంచాయతీలో ప్రతి ఇంటికి తిరుగుతూ తపాల శాఖ నిర్వహిస్తున్న సేవింగ్ ఖాతాలు, డిపాజిట్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వినియోగించుకోవాలని కోరారు. తక్కువ మొత్తంలో ఎక్కువ లాభాలు అర్జించే పెట్టగలిగే పోస్టల్ శాఖ పథకాలను పల్లె ప్రాంతాల్లోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఆడపిల్లల కలిగిన కుటుంబాలకు అమృత భాండాగారంగా నిలుస్తుందానికి వివరించారు. అధిక వడ్డీతో కూడిన చక్రవడ్డీ లభిస్తుందని తెలిపారు. టాటా కంపెనీ తో ఒప్పందం కుదుర్చుకున్న జనరల్ ఇన్సూరెన్స్ పాలసీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ సిబ్బంది కుడుదుల కిష్టయ్య, టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన



కాటారం, నవంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: ఎయిడ్స్ పై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని ఐ సి టి సి కౌన్సిలర్ గాదె రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ విద్యార్థులకు, వివిధ పాఠశాల విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐ సి టి సి కౌన్సిలర్ రమేష్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ నాలుగు మార్గాల ద్వారా వస్తుందని అన్నారు .సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్ల, కలుషితమైన సూదుల ఇంజక్షన్ల ద్వారా, పరీక్షించని రక్త మార్పిడి వల్ల, హెచ్ఐవి తల్లి నుండి పుట్టబోయే బిడ్డకి ఈ నాలుగు మార్గాల ద్వారా వస్తుందని తెలిపారు. ఈ వ్యాధి అంటూ వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని వివరించారు. ముందస్తుగా రక్త పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయించుకోవడం ప్రతి ఒక్క బాధ్యత ఉందని తెలిపారు. ఒకవేళ హెచ్ఐవి పాజిటివ్గా నిర్ధారణ జరిగితే ఏ ఆర్ టి మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వందన, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఫిజియోథెరపిస్ట్ వెంకన్న, స్టాఫ్ నర్స్ అభినయ, రుచిత ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయండి

### మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్



కాటారం, నవంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: మాలల సమస్యలపై భవిష్యత్తులో కేంద్ర రాష్ట ప్రభు త్వాలపై సమరం సాగించేందుకు, ఐక్యత కోసం నిర్వహించే మాలల సింహ గర్జన సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ విజ్ఞప్తి చేశారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నూరు ఎమ్మెల్యే జి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆదివారం నాడు జరప తలపెట్టిన మాలల సింహ గర్జన సభను రాజకీయాలకతీతంగా, కులాలకు అతీతంగా, ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఏ కులానికి ఈ సభ వ్యతిరేకం కాదని, ఇది కేవలం మాలల సమస్యలపై, వివక్షతకు వ్యతిరేకంగా, మాలల హక్కుల సాధన కోసం సమావేశం నిర్వహిస్తున్నట్లు పీక కిరణ్ వెల్లడించారు.

## గీతకార్మికుడికి తీవ్ర గాయాలు



రేగొండ,నవంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య): వృత్తిలో భాగంగా తాటి చెట్లు ఎక్కి జీవనం సాగిస్తున్న రంగయపల్లికి చెందిన గీత కార్మికుడు చిర్ర శేఖరయ్య శనివారం ఉదయం తాడిచెట్టు ఎక్కి దిగుతుండగా కాలుజారి పడిన సంఘటనలో కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. తోటి గీతా కార్మికుల కథనం ప్రకారం రేగొండ మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన చిర్ర శేఖరయ్య ఉదయం తాడిచెట్టు ఎక్కేందుకు వెళ్లి చెట్టు ఎక్కి దిగుతుండగా మోకు, కాళ్ళ గుయ్యి జారి పడడంతో శేఖరయ్యకు తీవ్ర గాయాలై చెట్టు మొదటనే కుప్పకూలాడు. ఈ సంఘటనను చూసిన తోటి గీతా కార్మికులు ప్రమాద స్థలికి చేరుకొని గీతా కార్మికున్ని పరకాల లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యచికిత్సలు చేయించడం జరుగుతుందని తోటి గీత కార్మికుడు బండి సదయ్య గౌడ్ పేర్కొన్నారు. తాటి మధ్య పై నుండి పడినందున శేఖరయ్యకు నడుముకు, మోకాళ్ళు,చేతులకు తీవ్ర గాయాలు కావడంతో నడవలేని పరిస్థితిలో గాయాలయ్యాయి అన్నారు. వృత్తి చేసుకుంటేనే కుటుంబం సాగుతున్న నేపథ్యంలో తాటి చెట్టు ఎక్కి పడిన గీతా కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, గీతా కార్మికులు బండి సదయ్య గౌడ్, బండి మొగిలయ్య గౌడ్, చిర్ర రఘుపతి గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్, సుధయ్య గౌడ్ లు ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

# బాలలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి



## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి,నవంబర్ 30, మేజర్ న్యూస్ సూర్య: బాలలు సోషల్ మీడియా కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని, అందుకే సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాస్థాయి బాలల దినోత్సవ వేడుకలను పిల్లలు, మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం బాలల హక్కుల థీమ్ బాలల భవిష్యత్తు కొరకు బాలల హక్కుల కొరకై నిలబడదాం అని తెలియజేస్తూ బాలలకు హెల్త్ అండ్ సేఫ్టీ గురించి, చైల్ హెల్ప్ లైన్ -1098 సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలలందరూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బాలల హక్కుల వారోత్సవాలలో నిర్వహించే పలు కార్యక్రమాలు బాలలకు వారి హక్కులపై అవగాహన కలిగిస్తాయని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ చిల్డ్రన్స్ డే సందర్భంగా బాలలకు శుభాకాంక్షలు తెలిపి హనుమకొండ జిల్లాలోని వివిధ సిసిఐ బాలలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసి మాట్లాడుతూ బాలలలో ఉన్న



ప్రతిభను వెలికితీస్తే అద్భుతాలు చేయగలరని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ లో రెండవ స్థానం పొందిన అర్జున్ ను ఘనంగా సన్మానించారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల కు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇవి. శ్రీనివాస్, కార్పొరేటర్ రావుల కోమల, ప్రాజెక్టు లెవెల్ సిడిపిఓలు స్వాతి, భాగ్యలక్ష్మి, సి డబ్ల్యూ సి మెంబర్స్, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సిబ్బంది, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బాల సదనాల నిర్వాహకులు, చైల్ లైన్, డిసిపియు సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, అంగన్ వాడి పిల్లలు, వివిధ పాఠశాలల నుండీ అనేక మంది చిన్నారులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదు

## ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం ఎస్ ఎఫ్ఐ

ఏటూరు నాగారం. నవంబర్ 30.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రం లో ఎస్ఎఫ్ఐ ఏటూరు నాగారం డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ , మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్లఆత్మహత్యల కలకలాలు సంచలనం రేపుతున్న ఏ మాత్రం కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఇవి విద్యార్థుల హత్యలు కాదు ప్రభుత్వ హత్యలుగా ప్రత్యక్షంగా కనబడుతున్నాయి అని వారు అన్నారు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ మరణాలు సంచలనంగా కనబడుతున్న అధికారులు ప్రభుత్వ మంత్రులు ,ముఖ్యమంత్రి ఎవరికి కూడా సోయలేకుండా కేవలం వారి సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం మాత్రమే తాపత్రయపడుతున్నారు తప్ప విద్యార్థుల సమస్యలపై ఏమాత్రం కూడా ఎవరు స్పందించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం







పైన వారు మండి పడ్డారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు ఇవ్వడం లేదని, దానిద్వారా కాంట్రాక్టర్లు నాసిరకమైన సరుకులను పాఠశాలలకు అందిస్తూ విద్యార్థుల మరణానికి ప్రత్యేక కారణంమవుతున్నారు .కేవలం కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి సంబంధించిన వారు కాంట్రాక్టర్లుగా ఉండడం ప్రభుత్వ అండదండలతో విద్యార్థులను బలి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులని ఏమాత్రం కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరించడం సిగ్గు చేటు అని అన్నారు, ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించి విద్యార్థులకు సమస్యలు లేకుండా పరిష్కారం చేయాలని ఈరోజు బంద్ లో డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు లో బంద్ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర ధనుష్,బట్ట స్వామి , రాకేష్,వంశి పాల్గొన్నారు



## జాతీయ స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులకు సన్మానం



ఏటూరునాగారం నవంబర్ 30.మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే లో బంగారు పథకాలు సాధించి ఢిల్లీ లో 8 డిసెంబర్ నుండి 15 వరకు జరిగే జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలకు ఎంపిక అయినా చామర్తి ఐశ్వర్య, వసంత విశాల్, బానోత్ అన్వేష్, గూడూరి హర్ష వర్ధన్, వాసం వెంకటేశ్వర్లు ములుగు జిల్లా విద్యార్థులను పంచాయతీ రాజ్,శిశువు సంక్షమా శాఖ మంత్రి వర్యులు ధనసరి సీతక్క సన్మానించారు. ములుగు జిల్లా నుండి జాతీయ స్తాయి ఎంపిక అవ్వడం చాలా గర్వకారణం అని కోచ్ మహమ్మద్ అబ్బు ని సన్మానించి, విద్యార్థుల తల్లితండ్రుల ను అభినందించారు

## సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి

### పరకాల డివిజన్ అధ్యక్షుడు నెరెళ్ళ అనిల్ గౌడ్

### పరకాల మండలం తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



ఆత్మకూర్ ,నవంబర్ 30, (సూర్య న్యూస్): పరకాల నియోజకవర్గంలో పరకాల మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ప్రతి మండల ప్రభుత్వ కార్యాలయాలు గ్రామ పంచా యితీ కార్యాలయాలు లో సమాచార హక్కు చట్టం బోర్డు నియమించాలని తాసిల్దార్ వినతి పత్రం అందజేత ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 పరకాల డివిజన్ అధ్యక్షుడు నేరెల్ల అనిల్ గౌడ్, నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షుడు రొట్టె సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్దమైనటువంటి సమాచార హక్కు చట్టం - 2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని మరియు గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయల యందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయలని మరియు కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమంచారాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలని మరియు సమాచార హక్కు చట్టం - 2005 సెక్షన్ 4(1) (8) (ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17. అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచగలరని కోరుతున్నాము. సమాచార హక్కు చట్టం -2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖాంపరమైన అవగాహాన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట యూత్ అధ్యక్షుడు అడ్డ సతీష్ పాల్గొన్నారు.

# వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**వసతి గృహాలలో విద్య, వైద్యం, శానిటేషన్‌లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు విజయవంతం చేయాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ వేగంగా స్పష్టంగా నమోదు చేయాలి**

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్30,మేజర్ న్యూస్ (సూర్య): వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీర బ్రహ్మాచారి లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వసతి గృహాలలో విద్య, వైద్యం, శానిటేషన్,లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని విభాగాల 1221 పాఠశాలలు, 127 వసతి గృహాలు, మొత్తం 1348 ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలలో పిల్లలకు అందిస్తున్న ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఫుడ్ కమిటీ ద్వారా తనిఖీలు చేసి నివేదికల సమర్పించాలని, ప్రత్యేక అధికారులు సంబంధిత ఆర్సివోలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపాల్స్ ప్రతినిత్యం మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, అందించాలని, నాణ్యమైన సరుకులను అందించాలని, నిల్వచేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలన్నారు, వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుతీసుకుంటావ ఎన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు-24, జిల్లాలో ఇప్పటికే రాష్ట్రస్థాయి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని సాంస్కృతిక సారధులచేత మూడు బృందాలుగా విభజించి ప్రభుత్వం సూచనల ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించడం జరుగుతుంది అన్నారు.డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుటకు తెలిపినందున, జిల్లాలో1 తేదీ నుండి 9వ తేదీ వరకు విద్యాశాఖ, వైద్య ఆరోగ్య స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్, టీజీ ఎఫ్డిఎఫ్, పిఆర్ అండ్ రూరల్ డెవలప్మెంట్, విద్యుత్, హోమ్, పరిశ్రమలు, తదితర శాఖలపై రోజువారి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రైతులకు త్వరగా డబ్బులు జమ అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ స్పష్టంగా వేగంగా చేయాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వసతి గృహాలు, పాఠశాలలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై తనిఖీలు నిర్వహిస్తూ నివేదికలు సమర్పించాల న్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ నరేష్,డిహెచ్ఓ మరియన్న, ఈఈ భీమ్లా నాయక్,డిపిఓ హరిప్రసాద్, డీఈవో రవీందర్ రెడ్డి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డి ఏం సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, నవంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు ను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీఓ గోపిరాం, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ టౌన్, నవంబర్ 30 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి లతో కలిసి కలెక్టర్ అధికారులతో డిసెంబర్ 1 నుండి 9వ తేది వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి రోజువారీ నివేదికల డాక్యుమెంటరి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను, జంక్షన్లను విద్యుద్ధికరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డిసెంబర్ 1 న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా, వ్యాసరచన పోటీలు , క్రీడల శాఖ ద్వారా2కె రన్ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 2న ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, డిసెంబర్ 3న జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట, మునిసిపాలిటీ లలో అర్బన్ డే ఘనంగా నిర్వహిస్తూ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం, ఆరోగ్య శిబిరాలు, గార్బేజ్ వల్నేరబుల్ పాయింట్స్ వద్ద రంగోలి, కార్మికులకు పిపిఈ కిట్లు అందజేయాలని, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 4న అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ వాక్ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 5న ఇందిరా మహిళ శక్తి కాంటీన్ లను ప్రారంభించాలని,మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలనికలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, 244 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉంటుందని అన్నారు.డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాదులో ఘనంగా వేడుకలు జరుగుతాయని తెలిపారు. సమావేశంలో డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిపిఓ కల్పనా, డివైఎస్ఓ సత్య వాణి, అదనపు కమిషనర్ జోన, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ డే అవార్డు అందుకున్న రాజు




మహాదేవపూర్ నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ పంతకాని రాజు 'ఆదివాసీ జీవన కళా సౌందర్యము' పై తీసిన ఫోటో కు పిక్టోరియల్ కళాత్మక ఉత్తమ ఛాయాచిత్రకారుడి అవార్డు అందుకున్నారు. 132వ 'వరల్ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ డే' డిసెంబర్ 1 సందర్భంగా ఉభయ రాష్ట్రాలకు 'ఆచార్య నాగార్జున యూనివర్సిటీ' ఆధ్వర్యంలో 'ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్' అండ్ ఫోటో గ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ లో ఈ అవార్డు అందుకున్నారు.శనివారం గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆవరణలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ రామ మోహన రావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ గంగాధర రావు, డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ బాధ్యులు డా. మధు బాబు, కార్యక్రమ సమన్వయ కర్త తమ్మ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగామెరిట్ సర్టిఫికెట్, మెడల్ ను అందుకున్నాడు. ప్రకృతి, సహజమైన జీవన చిత్రాలు రేపటికి ఒక రూపంగా, కళాత్మకంగా భద్రపరిచే



పిక్టోరియల్ ఫోటోగ్రఫీ లో ఈ అవార్డు రావడం తనకు చాలా సంతోషంగా ఉందని పంతకాని రాజు అన్నారు.

# అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న



జఫర్ గడ్, నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య: అన్ని దానంలో కన్నా అన్నదానం మిన్నా అని ఆర్యవైశ్యులు అన్నారు మండలకేంద్రమైన జఫర్ గడ్ లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శని వరం మండల ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు మాట్లాడుచూ..నెలకు తల్లిదండ్రులు జ్ఞాపకాలు అమావాస్య రోజున ప్రతినెలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల ఆర్యవైశ్యులు నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు. ఆర్యవైశ్యులు అంటేనే సేవా రంగంలో ఎంతో ముందు వరుసలో ఉంటారని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో.. జనగాం జిల్లా సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం నాయకులు దాంశెట్టి రామయ్య దాంశెట్టి సోమేశ్వర్. బో నగిరి నాగరాజు బిల్దే హరి శంకర్ . పూర్ణచంద్ర. దొడ్డ రాజు. పట్టురి రవి. ఔచురి ప్రశాంత్. పాల్గొన్నారు

# పదవీ విరమణతో ప్రశాంత జీవనం

### పదవీవిరమణ పొందిన యస్ఐ కర్ణరావుని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 30 (మేజర్ న్యూస్): ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి పదవీ విరమణ చేసి విశ్రాంత సమయం ప్రశాంత జీవనం గడపాలని జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు. ములుగు పోలీస్ స్టేషన్లో ఎస్సై గా పనిచేస్తున్న ఎం కర్ణరావు పదవి విరమణ పొందుతున్న సందర్భం గా జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొని యాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ లో 41సంవత్స రాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు డిఎస్పి రవీందర్, ములుగు సీఐ శంకర్, ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు ఎస్సై లక్ష్మారెడ్డి, సిబ్బంది పదవి విరామం పొందుతున్న అధికారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందించే భోజనంలో

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి



### స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య): విద్యార్థులకు అందించే భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆర్డీవో డిఎస్ వెంకన్న అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించి హాస్టల్ లోని భోజన వసతులను పరిశీలించారు.భోజనం,బోధన విషయంలో విద్యార్థులపై ఉపా. ధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆర్డీవో సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు భోదించే పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా విని పరీక్షలలో మంచి ర్యాంకు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజన విషయంలో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దారు వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ రాజునాయక్, అధ్యాపకులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాగిన మైకంలో వ్యక్తిపై దాడి

పర్వతగిరి (నవంబర్ 30) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ పెద్ద తండా చెందిన వెంకన్న అనే వ్యక్తి తాగిన మైకంలో అన్నారంలోని హోటల్లో పనిచేసే గోరుగాటి చేరాలు అనే వ్యక్తిని శనివారం తెల్లవారుజామున కొట్టి చంపిన సంఘటన చోటుచేసుకుంది. పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ వివరాల ప్రకారం గోర్కాటీ చేరాలు( మృతుడు) , 50 గ టట అన్నారం లోని సుల్తానా హోటల్లో వంట మాస్టర్ గా పనిచేస్తుంటాడు ,తేదీ 30. 11. 2024 రోజు ఉదయం సుమారు నాలుగు గంటలకు గోర్కాటీ చేరాలు( మృతుడు) అన్నారం లోని హోటల్ ముందు పడుకొని ఉండగా అప్పుడు బానోతు వెంకన్న( నిందితుడు) వచ్చి షట్టర్ కొడుతుండగా చేరాలు అలా ఎందుకు కొడుతున్నావు అని అన్నందుకు భానోతు వెంకన్న



కర్రతో తలపై విప రీతంగా కొట్టినాడు తిరిగి మళ్లీ తన ఆటోలో ఎక్కిం చుకొని అన్నారం లోని కెనరా బ్యాంక్ వద్దకు తీసుకెళ్లి మళ్ళీ కొట్టగా రక్తదాయాలతో అతను చనిపోయి నాడు .ఇట్టి విషయంపై మృతుని భార్య గోర్కాటి పద్మ ఇచ్చిన దరఖాస్తుపై పర్వతగిరి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

# ఆర్థిక సహాయాన్ని అందజేసిన కాంగ్రెస్ నాయకులు



గీసుగొండ నవంబర్30 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రానికి చెందిన వటుకుల మల్లారెడ్డి మరణించగా వారి కుటుంబానికి సామాజిక సేవకులు ,కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిశోర్ రెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సహాయం పంపగా అల్లం మర్రెడ్డి బాధిత కుటుంబానికి అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్,కందికొండ రాజ్ కుమార్,గాడుదుల మల్లేష్,ఎంబడి మహేందర్,తోట కమలాకర్,కోల కుమారస్వామి ,మాజీ సర్పంచ్ దౌడు బాబు , పొగాకు బిక్షపతి, కోట ఆనంద్, కోల ప్రవీన్, రాములు, ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 1000 కోట్లతో ఆటో డ్రైవర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



## రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ తెలంగాణ మండల నూతన కమిటీ ఎన్నిక

కాటారం, నవంబర్ 30, మేజర్ సూర్య న్యూస్: రాష్ట్రంలో 1000 కోట్లతో ఆటో డ్రైవర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షులు పేట బక్కయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్ల మీద విరుచుకుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులలో మహాలక్ష్మి ఉచిత బస్సు టికెట్ పథకాన్ని ప్రవేశపెట్టడం వల్ల ఆటోలకు గిరాకీలు పడిపోయాయని, దాంతో మహిళలు ఆటో ఎక్కడమే మానేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 65 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మృతి చెందిన ఆటో డ్రైవర్లకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, కుటుంబాలలో ఒకరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. 1000కోట్ల బడ్జెట్ తో ఆటోవాలా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నెలకు 12 వేల రూపాయలను ఆటో డ్రైవర్లకు జీవనభృతిగా యుద్ధ ప్రాతిపదికన చెల్లించాలని సమావేశం తీర్మానించింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ఆటో డ్రైవర్ యూనియన్ జేఏసీ కమిటీ అధ్యక్షులుగా పేట భక్కయ్య, ఉపాధ్యక్షులుగా మారపాక వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా జిల్లాల శంకర్, అధికార ప్రతినిధిగా మంతని మహేష్, కోశాధికారిగా అంగడి వెంకటేష్, కార్యదర్శులుగా గద్దల తిరుపతి, సంఘం మల్లయ్య, సహాయ కార్యదర్శిగా చీర్ల శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.

# సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాలలో సదస్సు




హసన్పర్తి, నవంబర్ 30, మెజర్ న్యూస్ (సూర్య): హన్మకొండలోని సెయింట్ పీటర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో శనివారంవ్యక్తిగత ఫార్మస్యూటికల్ ఇంటర్వెన్షన్స్ ద్వారా రోగుల ఫలితాలను మెరుగుపరచడం అనే శీర్షికతో ఒక రోజు సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథి యునివర్సిటీ ఆఫ్ ఫైండ్లే, ఓహియో, యూఎస్ఏ లో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. చంద్రశేఖర్ ఆయన బృందం హాజరై, వ్యక్తిగత వైద్య విధానాలు, క్లినికల్ ఫార్మసీ రంగంలో తాజా ఆవిష్కరణలు, వారి అనుభవాల ఆధారంగా విజయవంతమైన కేస్ స్టడీలను వివరించారు. మరో ముఖ్య అతిథి కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన ఫార్మసీ ఫ్యాకల్టీ డీన్ డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ.. వ్యక్తిగత ఫార్మస్యూటికల్ ఇంటర్వెన్షన్ విద్యా పరిశోధన రంగాల్లో చేర్చడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్ దేవానందన్ వెల్కమ్ అడ్రస్తో ప్రారంభమై, ఇన్స్టిట్యూట్ ఛైర్మన్ శ్రీ టి. జయపాల్ రెడ్డి గారి అధ్యక్ష ప్రసంగంతో కొనసాగింది. ప్రధాన చర్చలలో వ్యక్తిగత వైద్య విధానాల అమలులో ఉన్న సవాళ్లు, రాబోయే పరిశోధన దిశలు, మరియు రోగి కేంద్రీకృత జాగ్రత్తలలో ఫార్మసిస్ట్ పాత్రల గురించి ప్రస్తావించారు. ఈ



కార్యక్రమంలో ఫార్మా డి, బి ఫార్మ్మసీ విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు నుంచి నవంబర్ 2024 వరకు క్లినికల్ ఫార్మసీ న్యూస్లెటర్ ఎస్ పి ఐ పి ఎస్ బులెటిన్ 2024 విడుదలతో ముగిసింది. ఇది సంస్థ విజయాలను మరియు కొనసాగుతున్న ప్రేరణాత్మక చర్యలను ప్రతిబింబించింది.

## వ్యాసరచన పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన పస్రా పాఠశాల విద్యార్థిని



గోవిందరావుపేట, నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మండలంలోని పస్రా జెడ్పీఎస్ఎస్ పాఠశాలకు చెందిన మొండ్రాతి హర్షిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా గోవిందరావు పేట్ మండల స్థాయిలో రెన్యువబుల్ ఎనర్జీ సోర్సెస్ అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించగా మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ముండ్రాతి హర్షిత టెన్త్ క్లాస్ పస్రానాగారం నుండి ములుగు జిల్లా స్థాయి పోటీలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ములుగు జిల్లా కి ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వన్నాల శ్రీనివాస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాఠశాల యజమాన్య కమిటీ ఛైర్మన్, సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, ముండ్రాతి హర్షిత హర్షితకు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ (ఎల్ఓసి)లెటర్ ని అందజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట. నవంబర్ 30(మేజర్ న్యూస్ సూర్య); హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట మండల పరిధిలోని ల్యాబర్తి బొక్కలగూడెం గ్రామానికి చెందిన వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం తల్లి కుల్ల అరుణ ఆరోగ్య అవసరాల కోసం 1 లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ (ఎల్ ఓసి ) లెటర్ ని కుటుంబ సభ్యులకు అందజేసిన వర్ధన్నపేట శాసన సభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్నగౌడ్, భీమానాయక్, కొండేటి బాలకృష్ణ, మరుపట్ల సాయికుమార్ ల్యాబర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు పండుగ సంబరాలు



తాడ్వాయి నవంబర్ 30మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తాడ్వాయి,నార్లాపూర్,నర్సాపూర్ రైతు వేదికలలో శనివారం రంగురంగులతో ముస్తాబు చేసి అలంకరించి ముగ్గులు వేసి రైతు పండుగ సంబరాలను ఏవో శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రసంగం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు.ఆధునిక వ్యవసాయ పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు దుర్గ ప్రసాద్, రాజ్ కుమార్,జీవన్ రెడ్డి అధికారులు లతో పాటు రైతులు పాల్గొన్నారు.

## వికాస తరంగణి "శాశ్వత శనివారం అల్పాహార ప్రసాద కైంక ర్య సేవ

### అల్పాహార ప్రసాద వితరన డాక్టర్ రామ నరసయ్య



తొర్రూరు నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వికాస తరంగిణి శాశ్వత శనివార అల్పాహార వికరణలో భాగంగ శనివారం అల్పా హార ప్రసాదం వితరణ చేసిన వారు తొర్రూర్ లోని ప్రముఖ రోహిత్ పిల్లల హాస్పిటల్ అధినేత డాక్టర్ సూరం రాం నర్సయ్య కుమారుడు మోహిత్ జన్మదిన సందర్భంగా భక్తులకు అల్పా హార ప్రసాదం వితరణ చేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీకాంతా చార్యులు వీరి గోత్రనామాలచే అర్చనలు చేసి ఆశీర్వచనం తెలియజేశారు. తదుపరి ఆలయ కమిటీ వారు శ్రీ వేంకటేశ్వర స్వామి శేష వస్త్రం తో సన్మానం చేశారు కార్తీక మాసం చివరి శనివారం కావడంతో భక్తులు కలియుగ ప్రత్యక్ష దైవం గోవిందా అని తలచింనత నే కోరికలు తీర్చే స్వామివారి నామస్మరణతో ఆలయం మారు మ్రోగింది ఆలయం లో అధికంగా అయ్యప్ప స్వాములు భక్తులు వికాస తరంగిణి సభ్యులతో నిండిపోయింది. ఇంకా ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్ భూక్య రమ ఉపేందర్ ప్రతాపని వెంకటేశ్వర్లు ,నాళ్ల కృష్ణమూర్తి ముదుపు రవీందర్ రెడ్డి , వేద వెంకటేశ్వర్లు మాడుగుల రామూర్తి , మాశెట్టి అశోక్ ఆర్ సి చంద్రమౌళి వేంశెట్టి జగదీష్ దొడ్డ శ్రీనివాస్ కోనే సాయి నాళ్ళ శ్రీనివాస్ ఇ మ్మడి రాంబాబు తదితరులు పాల్గొని ఆ శ్రీనివాస మూర్తి కరుణా కటాక్ష వీక్షణములు పొందారు.

## మహబూబాబాద్ జిల్లాలో రైతులకు 4వ విడత ఋణమాఫీ

## -5626 మంది రైతుల ఖాతాలో

## రూ. 53,23, 19,682 జమా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30,మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హమీలను నెరవేరుస్తూ ఈ ప్రజాపాలనలో రైతు శ్రేయస్సు కొరకు ఇప్పటికే రైతులకు 3 విడతలుగ రైతు ఋణ మాఫీ చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పటు జరిగి 10 మాసాలు గడుస్తున్న సందర్బంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు అనుముల రేవంతు రెడ్డి అధ్యక్షతలో వ్యవసాయ శాఖ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న రైతుపండుగ కార్యక్రమం శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించారు.ఈ కారక్రమంలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రైతులను ఉద్దేశిస్తూ ప్రజాపాలన లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఈ రాష్ట్ర రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలపై వివరించారు. ఈ క్రమంలో ఈ ప్రజా ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లాలోని 5626 మంది రైతులకు నాల్గో విడత ఋణ మాఫీ కై రూ.53,23, 19,682=00 (అక్షరాల యాభై మూడు కోట్లు ఇరవై మూడు లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల ఎనభై రెండు) రూపాయలు విడుదల చేశారు.ఈ రైతు ఋణ మాఫీ నిధులు రైతుల ఖాతాలో నేరుగ జమా కానుందని,ఈ జిల్లాలోని రైతులు సంబందిత బ్యాంక్ లను సంప్రదించి మీ యొక్క రైతు ఋణ మాఫీ వివరాలు పొందగలరని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ ఒక ప్రకటనలో తెలిపారు.

# పదవి విరమణ పొందిన ఎస్ఐని సన్మానించిన అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య

మహబూబాబాద్ టౌన్,నవంబర్ 30, మేజర్ న్యూస్(సూర్య):పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ప్రస్తుతం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లొ విధులు నిర్వహిస్తు పదవీ విరమణ పొందిన ఎస్ఐ వెంకటరాములు కి జిల్లా పోలీస్ కార్యాలయం లొ ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య వారిని శాలువా,పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఏస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో,



సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ శరవయ్య, ఆర్.ఐ అడ్మిన్ అనిల్, రూరల్ ఎస్.ఐ దీపిక,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల నిరసన



కేసముద్రం,నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళి అర్పించి,నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారు లందరిని ప్రభుత్వం తరపున స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి సత్కరించాలని, తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకా రుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి,రూ.10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని,ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 చదరపు గజాల నివాస స్థలము కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని డిమాండ్ అదేవిధంగా ఉద్యమ కారులకు నెలకు రూ.25 వేల పింఛన్ అందించాల ని, అర్హత గల ఉద్యమకా రులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఉద్యమ కారులందరికీ ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం,గుర్తింపు కార్డులు అందించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయాలని కిషన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల ఫోరం కార్య నిర్వాహక అధ్యక్షులు మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్, విద్యార్థి, యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, చిట్యాల వీరన్న, వేల్పుల రేవంత్, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల కొమురయ్య, జనిగల పరమేశ్వర్, సాంస్కృతిక విభాగం కళాకారుడు వంగాల అశోక్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో తూకాల మోసాలను అరికట్టాలి




### గుజ్జు దేవేందర్ అఖిలభారత రైతుకూలీసంఘంఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి

కొత్తగూడ నవంబర్ 30(మేజర్ న్యూస్ (సూర్య)కొనుగోలు కేంద్రాలలో తూకాల మోసాలను అరికట్టాలని అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ కొత్తగూడ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో మండలంలోని ముస్మీ,ఎదుల్లపల్లి,గోవిందాపురం, పొగుళ్లపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతినిధి,బృందంగాసందర్శించారు.ఈ సందర్భంగా గుజ్జు దేవేందర్ మాట్లాడుతూధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకాల పేరుతో, తేమ, మట్టి తాలు పేరుతో 40 కేజీలు కాకుండా అదనంగా 800 గ్రాములనుండి కిలోన్నర వరకు రైతుల వద్ద నుండి తీసుకోవడం సరైనది కాదని కాంట అయినా ధాన్యముకు మూడు రోజుల వ్యవధిలో డబ్బులు వేసే విధంగా చూడాలని దానితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం ప్రకారంగా బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలి లారీలను బస్తాలను టార్పిన్ కవర్స్, విద్యుత్ సదుపాయం, మంచిని సౌకర్యం, లను కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. మిల్లు యాజమాన్యాలు కూడా నూక పేరుతో రైతుల వద్ద నుండి అదనంగా తీసుకునే విధానాన్ని అరికట్టాలని వారు అన్నారు. బస్తాలకు ముద్రలు వేసే బాధ్యతను రైతులు కాకుండా అన్ని కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బూర్క వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, సహాయ కార్యదర్శి, గజ్జి సోమన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి శ్రీశైలం, భారత కార్మిక సంఘాల సమైక్య ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి.రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికఆహారాన్నిఅందించడంలో ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలి



### ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

### పి డిఎస్ యు మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శిఇడంపాక శ్రీశైలం

కొత్తగూడ నవంబర్ 30 (మేజర్ న్యూస్ (సూర్య)వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శని వారం రోజున పి డి ఎస్ యు ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల అధ్యర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిన ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా కొత్తగూడ మండలకేంద్రంలోమరియు పోగుల్లపల్లి, ఓటాయి విద్యా సంస్థలనుబందునిర్వహించడంజరిగింది. ఈసందర్భంగా పి డి,ఎస్,యు,మాజీరాష్ట్రసహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఫుడ్ పాయిజన్ తో యాబై ఒక్కమంది విద్యార్థులు చనిపోయారని, ముఖ్యంగా గురుకుల ,కేజీవిపి, ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ స్కూల్స్ లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలుజరుగుతున్నాయని, నాణ్యమైన పోషక ఆహారం పెట్టాడటం లేదని ,సంబంధిత విద్యాశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని,ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరైంది కాదని, ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ఎక్స్గ్రేషియా, ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంకల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు శ్రావణ్, వినయ్, రవి, సూర్య, రజిత, అనిత, అశ్విని, కోమల,తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ డివిజన్ లో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

### విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం సరికాదు

### బందు మహేందర్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు

తొర్రూర్ నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా ఏది? గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థకుగురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి .రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి,సంఘాలు(ఏఐఎస్ఎఫ్) (పి డి ఎస్ యు)నవంబర్ 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు తొర్రూర్ పట్టణ కేంద్రం లో ఉన్నటువంటి ప్రభుత్వ



పాఠశాలలు బంద్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కే.సంతోష్ కుమార్ మండల నాయకులు పి డి ఎస్ యు మండల అధ్యక్షులు.ఎన్ .రామ్ చరణ్, నాయకులు సుమేర్ శివ శంకర్ ఏఐఎస్ఎఫ్ నరేష్ నాయకులు రాహుల్ సాయి తదితరులు పాల్గొన్నారు

## కౌకొండ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం





### పాల్గొన్న డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ

పరకాల రూరల్ నవంబర్ 30 మేజర్ న్యూస్: గ్రామాలలో అంటరానితనం మరియు కులవివక్ష లేకుండా తరిమికొట్టాలని నడి కూడ మండల డిప్యూటీ తహసిల్దార్ కౌకొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ అన్నారు. శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా నడి కూడ మండలం కౌకొండ గ్రామంలోని దళిత కాలనీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ రెవిన్యూ ఇన్స్పెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. మీ కాలనీలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని వారికి అన్నారు. అదేవిధంగా కాలనీలో అందరూ కలిసికట్టుగా ఉండాలని కాలనీవాస సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దళిత కాలనీవాసులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీగా విధులు నిర్వహించాలి

### -జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య



మహబూబాబాద్ టౌన్,నవంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య):నీతి నిజాయితీగా విధులు నిర్వహించి డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని జిల్లాఅడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య సూచించారు.

శిక్షణ పూర్తి చేసుకుని నూతనంగా జిల్లాకు వచ్చిన 7 మంది ప్రొబిషనరీ ఎస్సైలు జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి పులా బొకే ను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎస్ఐ ఉద్యోగం సాధించి విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాకు వచ్చిన 7 గురు ప్రొబిషనరీ ఎస్ఐలను ఆయన అభినందించారు. ప్రొబిషనరీ ఎస్ఐలకు ఒక నెల రోజుల శిక్షణ గురించి మహబూబాబాద్ జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్లకు కేటాయించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారు లతో మర్యాదగా మాట్లాడాలని క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు. అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోప్రొబిషనరీ ఎస్సైలు కే. రవికుమార్, ఖాదర్ పాషా, పి. నరేష్,ఎం. శివ రామ కృష్ణ,మైబూభి అంజమ్మ,మౌనిక లు ఉన్నారు.

## పట్టణంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



డోర్నకల్ నవంబర్ 30: మేజర్ న్యూస్ (సూర్య)స్వామియే శరణం అయ్యప్పా అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో పట్టణం మార్మోగింది. శ్రీ అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవం డోర్నకల్ పట్టణంలో 6వ కౌన్సిలర్ తేజావత్ సంధ్య రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గురస్వామి జానయ్య,మల్సూర్ తో పాటు సుమారు 300 మంది స్వాములు పాల్గొన్ని అయ్యప్పస్వామి నామస్మరణం, భజన పాటలు, భక్తిగీతాలను ఆలపిస్తు ప్రత్యేపూజలు చేసి పంచామృతాల అభిషేకాలుజరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని అన్నారు. దేవుని నామస్మరణలోనే మనిషికి ముక్తి లభిస్తుందని, భగవంతుని ధ్యానంతో మనిషి ప్రశాంతత పొందుతారన్నారు. ఇతర ప్రాంతాల మాలాదారణ స్వాములు ఈ పడిపూజ మహోత్సవానికి వచ్చి స్వామి వారి ఆటపాటలను తిలకించారు పట్టణవాసులంతా సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు చెప్పారు. అనంతరం అయ్యప్ప మాలధారులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

## కల్వల మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు



కేసముద్రం,నవంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కల్వల మోడల్ స్కూల్ ను శనివారం కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి,మండల తహసీల్దార్ ఎం.ఎర్రయ్య లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి, తహసీల్దార్ ఎర్రయ్య మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ,మెనూ, బియ్యం పరిశీలించి మధ్యాహ్న భోజన పదార్థాల శుభ్రతపై మధ్యాహ్న భోజనం వండే వారికి, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదినం సందర్భంగా

## దుప్పట్లు, స్వీట్స్ పంపిణీ

## దేవుని దయ ప్రజల దీవెనతో దేశవ్యాప్తంగా సేవ చేస్తాం

## బనిశెట్టి విజయ వెంకటేష్





కేసముద్రం,నవంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రానికి చెందిన పీడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు బనిశెట్టి విజయ,వెంకటేష్ దంపతులు కుమారుడు బనిశెట్టి లోకేష్ జన్మదినం పురస్కరించుకొని శనివారం స్థానిక చైతన్య నగర్ కాలనీలోని పలువురు వృద్ధులు, మహిళలు,యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పీడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరగగా నిర్వాహకులు బనిశెట్టి వెంకటేష్ విజయ లు మాట్లాడుతూ..పుట్టిన రోజు, పెళ్లిరోజు లు సందర్భంగా నిరుపేదలకు తమకు తోచిన దాంట్లో సహాయం చేయడం ఆశీర్వాదకరంగా ఉంటుందని,దేవుని దయ ప్రజల దీవెన ఉంటే దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహి స్తామని తెలిపారు. తమ కుమారుడు లోకేష్ జన్మదిన వేడుకలు నిరుపేద ప్రజల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వల్లందాస్ సుధాకర్, ఆగే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర

## జవాన్ కు కన్నీటి వీడ్కోలు



డోర్నకల్ నవంబర్ 30: మేజర్ న్యూస్ (సూర్య)కలకత్తా ఆర్మీ బేస్ క్యాంపులో విధులు నిర్వహిస్తున్న డోర్నకల్ పట్టణానికి చెందిన ఆర్మీ జవాన్ కొదిరిపాక సతీశ్ (34) గుండెపోటుతో గురువారం మృతి చెందాగా శనివారంఏమెల్సీ సత్యవతి రాథోడ్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు,పట్టణ వాసులు,కుటుంబ సభ్యులు,ఫ్రెండ్స్, ఆర్మీ అధికారులు,పోలీసులు, ప్రభుత్వ ప్రైవేట్ టీచర్లు, విద్యార్థులు అంతా అశ్రునాయనాల తో బంతి పూల వర్షాలు, బరువెక్కిన హృదయాల నడుమ చివరి యాత్ర ఘనంగా కోనసాగింది. పట్టణ వీధుల్లో ఆయన భౌతికాయాని చివరియాత్ర నిర్వహించి ఆర్మీ లాంచనాలతో వీడుకోలు పలికి స్మశానవాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు.

# సహకార సంఘంలో ఘనంగా రైతే రాజు పండుగ







## వ్యవసాయరంగానికి 54 వేల కోట్ల ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

## సన్న రకపు వడ్లకు క్వింటాకు 500 బోనస్ ఇస్తున్న ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది

## వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తుంది

## పచ్చి రొట్టె ఎరువు తయారికి, ఆర్టికల్చర్ ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ చెల్లిస్తుంది.

## వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కోట్ల రూపాయలతో నిర్మాణాలు చేస్తుంది

## బయ్యారం సహకార సంఘంలో 981 మంది రైతులకు 2 కోట్లు రుణమాఫీ వచ్చింది

## బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి

బయ్యారం నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక సహకార సంఘంలో రైతు విజయోత్సవ వేడుకలలో భాగంగా సంఘ రైతులకు స్వీట్లు తినిపించి రైతే రాజు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వ్యవసాయరంగానికి 54,280 కోట్లు ఖర్చు చేసిందని ఆ ఘనత కేవలం ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఒక్క రుణమాఫీ 22 లక్షల 22 వేల 67 మందికి 18 వేల కోట్లు రూపాయలు వెచ్చించిందని, సన్న రకం వడ్లకు క్వింటాకు 500 బోనస్ ఇస్తుందని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తుందని, రైతుకు పెట్టుబడి సాయం మరియు వరదల వల్ల పంటనష్టానికి ఆర్థిక సాయం, రైతు బీమా కవరేజీ ప్రీమియం చెల్లింపులు, పచ్చి రొట్టె ఎరువు తయారికి సబ్సిడీ అందజేస్తుందని, మార్క్ పెయిడ్ ద్వారా ధాన్యం సేకరిస్తుందని, వ్యవసాయ సంబంధిత నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుందని, ఆర్టికల్చర్ ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ అందిస్తుందని అంతేకాదు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు నిర్మాణాలు చేపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు.అలాగే బయ్యారం సహకార సంఘంలో 981 మంది రైతులకు దాదాపు రెండు కోట్లకు పైగా రుణమాఫీ వచ్చిందని, వచ్చిన రుణమాఫీలో తిరిగి పట్టా పాస్ పుస్తకాలు ఉన్న రైతులకు 596 మంది రైతులకు క్రాప్ లోన్లు మంజూరు చేసామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతే రాజు పండుగను రైతుల సమక్షంలో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అనంతరం సంఘ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకవర్గం ఎన్నికైన నాటి నుండి నేటి వరకు ఐదు సంవత్సరాల కాలంలో సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి నిత్యం రైతుల అభివృద్ధికి కృషి చేశారని, బయ్యారం సంఘాన్ని ఎంతో బలోపేతం చేశారని కొనియాడారు. రైతులు సమక్షంలో సంఘ డైరెక్టర్లందరూ చైర్మన్ మూల మధుకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామరెడ్డి, చాగర్లమూడి భాస్కర్, చెరుకుపల్లి నాగమణి, కసనబోయిన శ్రీనివాస్,తెల్లం బిక్షం, బండారి మల్లయ్య, రైతులు కంబాల ముసలయ్య, గంట్రాతి సత్యనారాయణ రెడ్డి, కొల్ల వెంకటేశ్వర్లు,రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, సంఘ సిబ్బంది అనూష, సురేష్, వెంకటేష్, ముధాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు..

## విజయవంతమైన పిడిఎస్ యు విద్యాసంస్థల బంద్

## జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు



నెల్లికుదురు నవంబర్ 30 మెజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్రంలో గురుకుల హాస్టల్లలో నాణ్యమైన భోజనం అందకఫుడ్ పాయిజన్ ఐ ప్రాణాలుపోతున్న పట్టించుకోకపోవడాన్ని వ్యతిరేకిస్తూజిల్లా వ్యాప్తంగా బంద్ నిర్వహించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు మాదారపు నాగరాజు అన్నారు.శనివారం పి డి ఎస్ యు జిల్లా వ్యాప్తంగాప్రకటించిన బందును అమలుచేస్తూ మండలంలోనివిద్యాసంస్థలు అన్ని విజయవంతంగాబంద్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ గురుకుల హాస్టల్ లోమెనూ ప్రకారం భోజనం పెట్టకుండా విద్యార్థుల ప్రాణాలతో వార్డెన్లు చెలగాటం ఆడుతున్నారనిఅన్నారు.హాస్టల్లో మరణాల రేటురోజురోజుకు పెరుగుతూపోతోందని,హాస్టల్లో కనీససౌకర్యాలు లేకుండాఅవస్థలు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంసరికాదని అన్నారు.సంక్షేమహాస్టల్లోసౌకర్యాలను మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పెరుగు స్టాలిన్,జస్వంత్,సాయి,అరవింద్, సంజయ్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల కేజీబీవీలో

## ఖాళీ పోస్టులకు

## దరఖాస్తులు ఆహ్వానం

దేవరుప్పుల నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తెలుగు, ఇంగ్లీష్, ఫిజిక్స్ సబ్జెక్ట్ లను పూర్తిగా అవర్లీ బేసిస్ లో బోధించుటకు ఆసక్తి, అర్హత గల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు స్పెషల్ ఆఫీసర్ పి. సుకన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హత: ఇంగ్లీష్ బోధించే వారికి డిగ్రీ ఇంగ్లీష్ బీఈడి ఇంగ్లీష్ మీడియం, తెలుగు బోధించే వారికి ఎంఏ తెలుగు బీఈడి, ఫిజిక్స్ బోధించే వారికి ఎమ్మెస్సీ ఫిజిక్స్ బీఈడి ఉండాలని తెలిపారు. ఇంగ్లీష్ 18 వేలు, తెలుగు 23 వేలు, ఫిజిక్స్ 23 వేలు గౌరవ వేతనం ఉంటుందని, ఎంపికైన మహిళా అభ్యర్థులు ఈ విద్యా సంవత్సరం వరకు మాత్రమే కొనసాగించబడుతారని, మరిన్ని వివరాలకు స్పెషల్ ఆఫీసర్ సెల్ నెంబర్ 8106916027 ను సంప్రదించగలరని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి







**- తెలంగాణ మోడల్ స్కూల్ లోని మధ్యాహ్నం భోజన పరిశీలన**

**- బయటి ఆహారాన్ని వసతి గృహం లోకి అనుమతించకూడదు**

**- విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాలకు సహకరించాలి**

**- విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**

**ఎంపీడీవో గుండె బాబు**

కమలాపూర్ నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య :- రాష్ట్రంలో పలు చోట్ల జరుగుతున్న ఫుడ్ పాయిజన్,ఆహారంలో నాణ్యత లోపాల ఘటనల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కమలాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల,తెలంగాణ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో గుండె బాబు పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేరా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ మోడల్ స్కూల్ వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలోని మౌలిక సదుపాయాల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కిచెన్ షెడ్ పరిశుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు బిర్యానీలు,చిరుతిళ్ళు తీసుకువస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని అనుమతించకూడదు అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలల యాజమాన్యాలకు సహకరించాలని కోరారు. వసతి గృహాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత,కేజీబీవీ ప్రిన్సిపల్ అర్చన, కేర్ టేకర్ సుమలత, ఏఎన్ఎం రజిత పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో రైతులకు పెద్దపీట వేయడం హర్షనీయం

**సొసైటీ చైర్మన్ గూండా వెంకన్న**

**వివిధ గ్రామాల రైతులతో రైతు పండుగ వేడుకలు**



నెల్లికుదురు నవంబర్30మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో రైతులకు అత్యధిక నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేయడం హర్షనీయమని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ గూండా వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని శ్రీరామగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోసొసైటీ చైర్మన్ గుండా వెంకన్న అధ్యక్షతన రైతు పండుగ వేడుకలనుఘనంగా నిర్వహించి,వివిధ గ్రామాల రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూగత సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వంరైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని,శ్రీరామగిరి సొసైటీ పరిధిలోని54 మంది రైతులకు14 లక్షల రూపాయలుబోనస్ గా అందాయనిఅన్నారు.రైతులు పండించిన రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారుల మాటలునమ్మి మోసపోవద్దనిఅన్నారు.ఈ సీజన్లో రైతులు పండించిన సన్న వడ్లకు500 బోనస్ అందిస్తోందని దీనివల్లరైతుకు క్వింటాకు 28 20 రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ డైరెక్టర్లుబెల్లి నరసయ్య,సమ్మయ్య,సీఈవో కత్తుల వెంకన్నతదితరులు ఉన్నారు.

# తొమ్మిదవ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

వరంగల్ నవంబరు 30 మేజర్ న్యూస్ (సూర్య):–తొమ్మిదవ ఆయుర్వేద దినోత్సవ వేడుకలలో భాగంగా శని వారం గ్రేటర్ వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద బోధనాసుపత్రి, అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల, వయోవృద్ధుల సంక్షేమ సంస్థ వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో శ్రీ వెంకటేశ్వర దేవాలయం బట్టల బజార్ వరంగల్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సీనియర్ వైద్యాధికారి డాక్టర్ జె హరికిషన్,క్యాంప్ ఇంచార్జి వైద్యాధికారి డాక్టర్ తాండ్ర ఈశ్వర్, వయోవృద్ధుల సంక్షేమ సంస్థ జిల్లా అధ్యక్షులు కొన్ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల సదానందం,కార్పొరేటర్ కల్పనా నవీన్ తొ కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ జి కవిత, డాక్టర్ హెచ్ జ్యోతి చే స్త్రీ సంబంధ వ్యాధులు, ఆయుర్వేద వైద్య చికిత్స విధానాలు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు 300 మంది రోగులను పరీక్షించి, మందులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఈశ్వర్, హౌస్ సర్జన్ డాక్టర్ హరీష్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ అఖిల, డాక్టర్ నిఖిల, డాక్టర్ చైతన్య భార్గవి, ఫార్మాసిస్ట్ లు భాగ్యలక్ష్మి, వి ఓదేలు, ఇతర వైద్య సిబ్బంది జారా,రాధా,జమీల్, లక్ష్మి,శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు గంద



గోవిందరాజులు,తణుకు నూరి అశోక్, వయోవృద్ధుల సంక్షేమ సంస్థ జిల్ల అధ్యక్షులు ఎన్ సదానందం, ప్రధాన కార్యదర్శి,సహాయక కార్యదర్శి డాక్టర్ ఎ రాజేంద్రప్రసాద్, డి రాజమౌళి,సత్యనారాయణ,జోగి రెడ్డి , నిజాముద్దీన్, సూర్యనారాయణ, గోవర్ధన్,వెంకటస్వామి, సుధాకర్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన

**వరంగల్ కివి పబ్లిక్ పాఠశాల**

**విద్యార్థిని ఎగ్జిబిట్ ఎంపిక**



వరంగల్ నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య):–పిల్లల లోని సైన్స్ పట్ల సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రతి సంవత్సరము నిర్వహించే విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఫెయిర్ నవంబర్ నెల 26, 27, 28 తేదీలలో నర్సంపేట లో గల శివాని పబ్లిక్ పాఠశాల లో జరగగా జిల్లా స్థాయి లో సుమారు నూట నలభై ఎనిమిది పాఠశాల లు పాల్గొనడం జరిగినది. ఇందులో భాగంగా గ్రేటర్ వరంగల్ ఎస్ ఆర్ ఆర్ తోట లోని కివి పబ్లిక్ పాఠశాల విద్యార్థి ని సల్ల వినూత్న, గైడ్ టీచరు మండల రమేష్ బాబు పర్యవేక్షణలో లైట్ పైపు అనే అంశాన్ని ప్రదర్శించడం జరిగినది. ఈ ప్రదర్శన ను తిలకించినవారు అభినందిస్తూ ప్రోత్సహించడం జరిగినది చివర గా ఈ ఎగ్జిబిట్ ను రాష్ట్ర స్థాయి లో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేయడం జరిగినది. ఇట్టి సందర్భం లో ఈ ఎగ్జిబిట్ ప్రదర్శించిన విద్యార్థిని ఉత్తమ ప్రదర్శన సర్టిఫికెట్ తో పాటు మూమెంటో వరంగల్ జిల్లా డి ఈ ఓ మామిడి జ్ఞానేశ్వ ర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగినది.పాఠశాల లో ఏర్పాటు చేసినటువంటి అభినందన కార్యక్రమం లో విద్యార్థిని, గైడ్ టీచర్లు రమేష్ బాబు ని సైన్స్ టీచర్ దివ్యాను, పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, ఇతర అధ్యాపక బృందం అభినందించడం జరిగినది.

# అమెరికా హనర్ అవార్డ్ అందుకున్న షేక్ ఫక్రుద్దీన్

మరిపెడ,నవంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య):ప్రతిష్టాత్మక అమెరికా హనర్ అవార్డ్ ను మరిపెడ ఆర్ట్ ఫోటోగ్రాఫర్ షేక్ ఫక్రుద్దీన్ అందుకున్నారు.శనివారం వరల్డ్ ఫోటోగ్రఫీ డే 2024 సందర్భంగా ఇమేజ్ కొలీగ్ సొసైటీ అమెరికా వారు ప్రకటించిన అవార్డ్ ని 132వ ప్రపంచ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మెన్ ప్రొఫెసర్ కె.రామమోహన రావు అందజేశారు.ప్రపంచ వ్యాప్తంగా 28 మందికి అలాగే మన భారతదేశం లో 11 మంది ఫోటోగ్రాఫర్లకు అవార్డులను ఇమేజ్ కొలీగ్ సొసైటీ అమెరికా (ఐసిఎస్) ప్రకటించింది.ఈ కార్యక్రమాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం %ฉ% మాస్ కమ్యూనికేషన్ విభాగం వారు నిర్వహించారు.ప్రతిష్టాత్మక అవార్డ్ అందుకోవడం తో ఫోటోగ్రఫీ మిత్రులు,బంధువులు ఫక్రుద్దీన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రొఫెసర్ కె. రామమోహనరావు,చైర్మన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రొపెసర్ కె.గంగాధరరావు,వైస్–ఛాన్సలర్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొ.కె.రత్న శీలా మణి,రెక్టార్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ జి. సింహాచలం,రిజిస్ట్రార్ ఆచార్య నాగార్జున



యూనివర్సిటీప్రొ.ఎం.సురేష్ కుమార్,ప్రిన్సిపాల్,ఏఎన్ యూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్,కామర్స్ లా డా.జె.మధు బాబు,హెడ్, జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్ విభాగం జర్నలిజం,మాస్ కమ్యూనికేషన్,ఫోటోగ్రఫీ అధ్యాపకులు రెండురాష్టలకు చెందిన ఆర్ట్ ఫోటోగ్రాఫర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యాటక పర్యటన లో ఎత్తైన శిఖరాన్ని అధిరోహించిన బొమ్మినేని



వరంగల్ నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య):–తెలంగాణ కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి తమ గుజరాత్ రాష్ట్ర పర్యటన లో భాగంగా నర్మదా నది తీరంలో ప్రపంచం లోనే అత్యంత ఎత్తుగా, ఐక్యతకు మారుపేరుగా నిలిచి, భారతదేశ స్వాతంత్ర పోరాటం లోనే గాక మొట్ట మొదటి హెూమ్ మంత్రి గా పనిచేస్తూ సుమారు 565 రాజుల సంస్థానాలను భారతావని లో విలీనం చేసిన భారతావని ముద్దుబిడ్డ, ఉక్కు మనిషిగా పేరొందిన మానవనీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థం నిర్మించిన యూనిటీ స్టాచు ను శనివారం సందర్శించడం జరిగినది.నది తీరం లో నిర్మించిన స్టాచు ఆఫ్ యూనిటీ అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణం లో ఎంతో ఆకర్షణీయంగా నిర్మిచడం వలన ప్రపంచవ్యాప్త పర్యాటకుల ను ఆకర్షిస్తున్నది. ఇలాంటి చారిత్రాత్మక విశేషాలను వివరిస్తూ అభివృద్ధి చేయబడిన పర్యాటక ప్రదేశాలు చారిత్రాత్మకముగా నిలిస్తూ మరపురానివి గా భారతావనికి వన్నెతెస్తున్నవి అని ఆయన కొనియాడారు.

## పొదుపు సంఘాలను బలోపేతం చేయాలి

### - ప్రగతి సేవా సమితి వ్యస్థాపకులు గద్దల జాన్



మరిపెడ,నవంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య):మహిళ,రైతు పొదుపు సంఘాలను బలోపేతం చేయాలని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని ప్రగతి సేవాసమితి మండల కార్యాలయంలో మహిళ, రైతు పొదుపు సంఘాల ఏర్పాటు పై మండల కో ఆర్డినేటర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దల జాన్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు,రైతులు పొదుపులతోపాటు పిల్లల చదువుల పైన దృష్టి సాధించే విధంగా కో ఆర్డినేటర్ లు అవగహన కల్పించాలని సుశించారు.వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు పొదుపు చేసుకొవాలని,మనిషి మనుగడ కోసం ఆర్థిక అక్షరాస్యత సాధ్యమవుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ మడల కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు,నెల్లికుదురు మండల కో ఆర్డినేటర్ చేడుపాక వెంకన్న, చిన్నగూడూరు మండల కో ఆర్డినేటర్ ఆలేటి వంశీ,అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక సువార్త, మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ జిన్న లచ్చయ్య,మహబూబాబాద్ మండల కో ఆర్డినేటర్ పసునూరి యాకన్న, తొర్రూరు మండల కో ఆర్డినేటర్ ఇండ్ల వెంకటేశ్వర్లు, కేసముద్రం మండల కో ఆర్డినేటర్ వల్లందాస్ రవి, ఇనుగుర్తి మండల కో ఆర్డినేటర్ కమటం హైమవతి,కో–ఆర్డినేటర్ లు భాషిపంగు వీరబాబు, పత్తిపాక రమేష్,దాట్ల వీరన్న సోమారపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి







### - నాణ్యమైన ఆహారం అందించకపోతే కఠిన చర్యలు తప్పవు

### - విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు

కమలాపూర్ నవంబర్ 30 మేజర్ న్యూస్ సూర్య హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వంటగది, స్టోర్ రూమ్, వండిన ఆహార పదార్థాలను, కూరగాయలు, బియ్యం ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందించే భోజన మెనూ గురించి పాఠశాల ప్రిన్సిపల్ డా.రవీందర్, డిప్యూటీ వార్డెన్ సరితాబాయి లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో పలుచోట్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన ఘటనలు చూస్తున్నామని అటువంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల కోసం వండిన ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా విద్యాధికారి వాసంతి, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఐసీడీఎస్ జిల్లా ఉన్నతాధికారి రమాదేవి, కమలాపూర్ ఎంపీడీవో బాబు, ఎంఈఓ రామ్ కిషన్ రాజ్, బీసీ సంక్షేమ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్లో రైతులకు పెద్దపీట వేయడం హర్షనీయం



సొసైటీ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి

వివిధ గ్రామాలరైతులతో రైతు పండుగ వేడుకలు

కొత్తగూడ,నవంబర్,30(మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో రైతులకు అత్యధిక నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేయడం హర్షనీయమని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ దేశిడి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం రోజున కొత్త గూడ మండలంలోని పోగుల్ల పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోసొసైటీ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రైతుపండుగవేడుకలనుఘనంగా నిర్వహించి,వివిధ గ్రామాల రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూగత సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వంరైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని,రైతులు పండించిన ధాన్యాన్నిరాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారుల మాటలునమ్మిమోసపోవద్దని అన్నారు.ఈ సీజన్లో రైతులు పండించిన సన్న వడ్లకు500 బోనస్ అందిస్తోందని దీనివల్లరైతుకు క్వింటాకు 2820 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో నల్లపూరి వెంకన్న, సిబ్బంది, సిరబోయిన వెంకన్న,బండిలింగన్న,మొగిలి, రైతులుతదితరులుపాల్గొన్నరు

## రైతు పండుగ' సంబరాలపై వీడియో కాన్ఫరెన్స్



తొర్రూరు నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబ్ నగర్ జిల్లా లో జరిగిన 'రైతు పండుగ' సంబరాలను శనివారం మండలంలోని మాటేడు గ్రామంలో రైతులు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన డిజిటల్ తెరపై రైతు పండుగ సంబరాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల ప్రసంగాలను రైతులు వీక్షించారు.రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు,రైతుబంధు తరహాలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా రైతు భరోసా కు పటిష్ట విధానాలను రూపొందిస్తుందని ముఖ్యమంత్రి తెలపడంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 7,625 కోట్ల రైతు భరోసా, ధాన్యానికి రూ. 500 బోనస్, రూ.10,444 కోట్ల ఉచిత విద్యుత్, రూ.1433 కోట్ల రైతు బీమా, రూ.95 కోట్ల పంట నష్టపరిహారం, రూ. 10,547 కోట్ల ధాన్యం కొనుగోళ్ళతో రైతుల జీవితాల్లో పండుగ తెచ్చామని సీఎం తెలపడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ. భాస్కర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్,ఏఈఓలు భరత్ చంద్ర, వినయ్ వర్మ,మానస,ఆమని, ప్రవళిక,మడిపల్లి,మాటేడు,పత్తేపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి,మహేష్,ప్రభాకర్ రెడ్డి,రైతులు సెగ్యం సురేందర్,శ్రీధర్ రెడ్డి,వెంకటేశ్వర్లు,అశోక్, కె.యాకన్న, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ షాప్ యజమాని కుర్ర శ్రీకాంత్ రోడ్డు ప్రమాదం లో మృతి

### కుటుంబ సభ్యులకు మొబైల్ యూనియన్ సభ్యుల ఆర్థిక చేయూత



తొర్రూరు నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు పట్టణంలోని గత ఆగస్టు నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మొబైల్ షాప్ యజమాని కుర్ర. శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి,చెందినాడు..అతని కుటుంబానికి తోరూర్ మొబైల్ యూనియన్ సభ్యులు 30,000/ముప్పై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారి కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటా మని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తొర్రూరు మొబైల్ యూనియన్ సభ్యులు హాజరయ్యారు.

## పైడిపల్లి గ్రామంలో ఘనంగా పౌరహక్కుల దినం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో నారాయణ



పరకాల రూరల్ నవంబర్ 30 మేజర్ న్యూస్:పరకాల మండలం పైడిపల్లి గ్రామం లో పౌర హక్కుల దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పరకాల మండల తాసిల్దార్ వెంకట భాస్కర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల రెవిన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కె నారాయణ, పరకాల సీఐ క్రాంతి కుమార్, కెవిపిఎస్ మండల కార్యదర్శి అంబాల రవీందర్. హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల 30న చివరి శనివారం రోజున జరపాలని భారత రాజ్యాంగంలో ఉన్న పౌరుని యొక్క హక్కులను అవగాహన కల్పించడం మరియుఅర్థం చేసుకోవడం కోసం అలాగే గ్రామంలో ఉన్న దళితులపై ఎలాంటి వివక్షత రూపాలు చూపకూడదని అలాగే వార్ నివసిస్తున్న వాడలలో రోడ్లు డ్రైనేజీ మంచినీరు సౌకర్యాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో కూడా వీరికి చట్టపరమైన హక్కులని ప్రతి ఒక్క మనిషిని మనిషి రూపకంగా చూసే విధంగా పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలు వివక్షత రూపాలకు గురవుతున్న వారి యొక్క సమస్యల పరిష్కారం కాకపోవడం అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ యొక్క పౌర హక్కుల దినాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పరకాల మండల ఎమ్మార్వో వెంకట భాస్కర్ కు టీవీపీఎస్ తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. పరకాల మండలంలోఉన్న ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం కేవీపీఎస్ వంతు సహకారాన్ని అందజేస్తామని ఎక్కడ ఎవరికి సమస్య వచ్చినా అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి అన్ని రకాల చేదోడు వాదోడుగా ఉంటామని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ విన్సెంట్ బాబు, అదనపు గిరిధవార్ అశోక్ రెడ్డి .ఏపీవో ఇందిర. పంచాయతీ కార్యదర్శి దినేష్. పరకాల మండల అధ్యక్షులు దొర్నాల కుమార్, నాయకులు పెండల తిరుపతి, శోభన్, సమృద్ధి వర్ధన్ .అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలి



టిఫిన్ బాక్స్ లతో వచ్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు





శాయంపేట, నవంబర్ 30, ( సూర్య న్యూస్) : రాష్ట్రంలోని గురుకులాలలో, ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను, పెద్దకోడపాక గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను పాఠశాలలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికను, క్లాస్ రూమ్ లను, టాయిలెట్స్, కిచెన్ గదులను, స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. ఎం జె పి పాఠశాలలో విద్యార్థులకు పెట్టే అన్నం మెత్తగా ఉందని గ్రహించి విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో భోజనం పెట్టాలని తెలిపారు.పాఠశాలలో బాత్రూములకు డోర్లు లేవని వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం పెద్ద కొడపాక గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఉన్న సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగా ఉండటం లేదని తాము ఇంటి వద్ద నుండే మధ్యాహ్న భోజన టిఫిన్ బాక్స్ లను తీసుకొచ్చుకుంటున్నామని, విద్యార్థులు తీసుకువచ్చిన టిఫిన్ బాక్స్ లను చూపించారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని పిలిచి రేపటినుండి విద్యార్థులకు సరిపడి నాణ్యమైన భోజనం వడ్డించాలని హెచ్చరించారు.

**ఫుడ్ పాయిజన్ పై బిఆర్ఎస్ హస్తముందని సీతక్క ఆరోపించడం దురదృష్టం**

ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్ వైఫల్యంతో జరిగిన విద్యార్థుల ఫుడ్ పాయిజన్ పై బిఆర్ఎస్ పార్టీ హస్తం ఉందని మంత్రి సీతక్క ఆరోపించడం దురదృష్టకరమని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ అధికారి అయ్యి ఉండి విద్యార్థుల భవిష్యత్తు కోసం దాదాపుగా 15 సంవత్సరాలు గురుకుల పాఠశాలల చైర్మన్ గా పని చేశాడని, గురుకుల పాఠశాలలో విద్యా వ్యవస్థను పటిష్టం చేశాడని, అలాంటి వారిపై విష ప్రచారం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సరికాదని హెచ్చరించారు. ఎక్కడైనా లోపాలు జరిగినట్లు దృష్టికి వస్తే సరిదిద్దాల్సింది పోయి, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తున్న ప్రతిపక్షంపై ఎదురుదాడికి దిగడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్,మాజీ ఎంపీపీ వెతుకు తిరుపతిరెడ్డి,యూత్ నాయకులుమోహన్, బిఆర్ఎస్ నాయకులు మారేపల్లి నందం, గడిపే విజయ్, శ్రీను,అమ్మ అశోక్, గంట శ్యాంసుందర్ రెడ్డి, కొమ్ముల శివ, పోతు రమణారెడ్డి, మహేందర్ రెడ్డి, రమేష్, ప్రభాకర్తదితరులు పాల్గొన్నారు.

## హసన్పర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ పరీక్షలు




హసన్పర్తి, నవంబర్ 30, మేజర్ న్యూస్ (సూర్య). నగర పరిధిలోని 66వ డివిజన్ అసంపర్తి లోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో శనివారం హసన్పర్తి లయన్స్ క్లబ్ 320 ఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సేవలను, వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని స్థానికులను కోరారు. ప్రపంచవ్యాప్తంగా లైన్స్ క్లబ్ సేవలు విస్తరించాయని, లయన్స్ క్లబ్ సేవలను కొనియాడారు. సమాజసేవలో లయన్స్ క్లబ్ ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా వందమందికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు. నవంబర్ 1 నుంచి 30 వరకు 2000 మందికి డయాబెటిక్ టెస్టులు నిర్వహించారు. అనంతరం కార్తిక మాసం ముగింపు సందర్భంగా వెంకటేశ్వరస్వామి ఆలయ పూజారి సంపతాచార్యులకు 25 కిలోల బియ్యంను బహూకరించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఇనుముల కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ జన్న రెడ్డి రాజిరెడ్డి, జోన్ చైర్ పర్సన్ భాస్కరరావు, జి.ఎల్.టి కో-ఆర్డినేటర్ డాక్టర్ దివి అజిత్ కుమార్, సభ్యులు డాక్టర్ గుండమీది సత్యనారాయణ, గంగారపు రజనీకాంత్, గోపరాజు యాదగిరి, బొల్లి శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



శాయంపేట, నవంబర్ 30, ( సూర్య న్యూస్ ) : మండలంలోని పెద్దపాక గ్రామానికి చెందిన కోకిల తిరుపతి తల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఎంపీపీ వెతుకు తిరుపతిరెడ్డి,అమ్మ అశోక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కల్లుగీత కార్మిక సంఘ 67వ వార్షికోత్సవాలు

## బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ను సత్కరించిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు





దేవరుప్పుల నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య):శనివారం కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలు జనగామ జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ హాజరై మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలు జరుపుకోవడం కల్లుగీత కార్మికుల ఐక్యతకు నిదర్శనం, శుభపరిణామమని సంఘం నాయకులు అంతా ఒకే తాటిపై ఉండి కార్మికుల హక్కుల కోసం పోరాడాలని సూచించారు. కార్మికుల హక్కుల కోసం సంఘ అభ్యున్నతికి కృషి చేస్తున్న సంఘ నాయకులను శ్రీకాంత్ గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ను కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కె యూ లో మౌలిక సదుపాయాల అభివృద్ధి పై సమీక్ష సమావేశం



హనుమకొండ నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య):-కాకతీయ విశ్వవిద్యాలయం లో వీసీ ప్రతాప్ రెడ్డి,రిజిస్టర్ మల్లారెడ్డి, పాలక వర్గం ఆధ్వర్యం లో కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి,మౌళిక సదుపాయాల కల్పన, విద్యార్థుల సుదీర్ఘ, సమకాలిక సమస్యల పరిష్కారం పై పరిపాలన భవన మందిరం లో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు.యూనివర్సిటీ గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మేము గెలిచిన తరువాత ఏమ్మెల్యేలం అందరం కలసికట్టు గా జిల్లా లో ప్రధానంగా ఉన్న గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్, ఎంజీఎం దవాఖాన, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రక్షాళనపై దృష్టి సారించడం జరిగినది.అందులో భాగంగా యూనివర్సిటీ లో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్నారు.వచ్చే నెల 23తేదీన మళ్లీ సమీక్ష సమావేశం ఉంటుందని, ఆ రోజు అన్ని రకాల అంశాలపై పూర్తి నివేదికలతో సమావేశం చేసి భవిష్యత్ కార్యాచరణ ఉంటుంది.యూనివర్సిటీ భూముల విషయంలో నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరపాలని,చుట్టూ ప్రహరీ నిర్మాణం పై జరగల్సిన పనుల గురించి చర్చించడం జరిగింది.సమూలన ప్రక్షాళన చేసి నూతన అధ్యయనానికి శ్రీకారం చుట్టేలని, కొన్ని కీలక తీర్మానాలు చేయడం జరిగింది.మహిళల డైనింగ్ హాల్, నూతన భవనాల నిర్మాణాలు తదితర అంశాలపై చర్చ జరిగింది.అందరం కలిసి కట్టుగా వెళ్లి ముఖ్యమంత్రి దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కాకతీయ విశ్వవిద్యాలయానికి నిధులు మంజూరు చేయించుకుంటామన్నారు.ఎందరో మహనీయుల కు మేధో శక్తిని అందించిన విద్యాదేవాలయం కాకతీయ విశ్వవిద్యాలయం.తెలంగాణ ఉద్యమాలలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాత్ర శూన్యం. రాష్ట్రంలో మలిదశ తెలంగాణ ఉద్యమం తొలుత చేపట్టింది కాకతీయ విశ్వవిద్యాలయం నుంచే.గత పాలకుల తమ రాజకీయ స్వలాభాల మనుగడ కోసం ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి మల్లారెడ్డి,పల్లా రాజేశ్వరరెడ్డి చేతుల్లో పెట్టారు.నాటి ఉద్యమం లో నీ వెంట నడిచిన కె యూ విద్యార్థులు ఈ రోజు ఒక్కరైనా ఉన్నారా..? మీ పదేళ్ల కాలంలో ప్రజా ప్రతినిధులు కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం సమీక్ష నిర్వహించారా ...? కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులతో,అధ్యాపకులతో కనీస అవసరాలు మౌలిక వసతుల పై కూలంకషంగా చర్చించడం జరిగింది.

మరి ముఖ్యంగా విద్యార్థుల సమస్యలపై చర్చలు జరిగాయి.ఎంతో చరిత్ర,వనరులు కలిగిన కాకతీయ యూనివర్సిటీ ని అభివృద్ధి చేసే భాధ్యత మేము తీసుకున్నాం.ఈ సమావేశంలో ఎక్జిక్యూటివ్ మెంబర్స్ అనితా రెడ్డి,చిర్ర రాజు, సురేష్ లాల్, రమ,పుల్లూరు సుధాకర్, సుదర్శన్, కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థల ప్రిన్సిపల్స్, డీన్ లు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత మనందరి బాధ్యత




## శ్రీ నలంద విద్యార్థుల మెగా ర్యాలీ

తొర్రూర్ నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ పట్టణంలని శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగాంలో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక రొడ్డు భద్రత ఎస్ .ఐ .రాంజీనాయక్ మరియు ఏ ఎస్ ఐ ఆరాంచంద్ పాల్గొని టాఫిక్ నియను నిబంధనల గురించి విద్యార్థులలో కలిసి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో

పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల. రవిందర్ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు విధిగా హెల్మెట్ ధరించడం, అదేవిధంగా సీట్ బెల్ట్ ధరించడం అనేది తప్పనిసరి అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు అఖిల హారిగి, ఆశ్రితక వీఫేర్నిష్ బైక్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం రైడర్ భద్రత కోసం ఉద్వేశించ బడిందని అదేవిధంగా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సీటబెట్టాలు ధరిచడు పరిమిత వేగంతో డ్రైవింగ్ చేయడం, మధ్యం సేవించి, వాహనాలు నడపకూడదు. పాదచారులకు దారి ఇవ్వవలెను. అత్యంత హాని కలిగించే అవకాశం ఉన్న టాస్టిక్,సిగ్నలు,సంకేతాలను నుసరించడం వంటి నియమాలను తెలిపారు. కార్యక్రమం భాగంగా కార్ల లో సీట్ బెల్ట్ ధరించం,ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని వాహనాలు నడుపు వారికి పుష్పగుచ్చాలు అందజేసి ట్రాఫిక్ ని సమస్యలపైఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్-మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్-మల్లెంపా శ్రీవాద్య, డి.డి.యా-చేతన్, ఏజియం-పదాకర్,జెడ్.ఏ.సి-శివకోటేశ్వరరావుఅకడక్ డీన్ యాకన్న, ప్రైమరీ కో ఆర్డినేటర్, అశ్వని, ప్రైమరి ఇంచార్జ పుష్ప, ప్రీప్రైమర్ ఇంచార్జ శ్వేతారెడ్డి, స్మార్ట్ లివింగ్ పోగాం ఇంచార్జ్-కెస్వాతి, పిఇటి- నవీన్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గన్నారు.

## పౌర హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు- దేవరుప్పుల ఆర్ఐ రాజు




దేవరుప్పుల నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య):డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ రాజు అన్నారు. దేవరుప్పుల తహశీల్దారు మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కడవెండి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు అధికారులు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉండాలని పౌర హక్కులకు ఎలాంటి భంగం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక పౌరుడు హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ మసూద్ గ్రామపంచాయతీ కార్యదర్శి పాండు గ్రామస్థులు కత్తుల సుధాకర్ పడమటింటి నరసింహులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కళా యాత్రకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

### తెలంగాణ సాంస్కృతిక సారథి మెరుగు రవీందర్ గౌడ్ బృందంతో కళా ప్రదర్శన






కొత్త గూడ, నవంబర్ 30 (మేజర్ న్యూస్ (సూర్య)ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కళాయాత్రకు విశేష స్పందన లభిస్తుంది. శనివారం రోజున మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కోమాట్ల గూడెం, చింతగూడెం,వివిధ గ్రామాల ప్రజలు ప్రజాపాలన కళా యాత్రకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు కార్యక్రమం ముగిసే వరకు ఉండి ఆసక్తిగా వినటం గమనార్హం. తెలంగాణ సాంస్కృతిక సారథి మెరుగు రవీందర్ గౌడ్ బృందంతో కళా ప్రదర్శన నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక ఆదేశాలతో నిర్వహిస్తున్న ఈ సంబరాలలో కళాకారులు గ్రామాలలో పాటల ద్వారా, మాటల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తు ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి మెరుగు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 కి వంటగ్యాస్, రైతు రుణమాఫీ వంటి పథకాలను, అలాగే సంవత్సర కాలంగా ఎన్నో నూతన ఆవిష్కరణలు చేస్తూ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సత్యనారాయణ కొలిశెట్టి,యుగంధర్ దర్శనం,నరేష్ ఆరెపల్లిప్రవీణ్ కుమార్ దేశెట్టి,యాకుబ్ షావలి,కీర్తికొదుమూరిరాజ్యలక్ష్మి వజ్జ,రోజాడాంగితదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి







### పనిచేయని వారిని తొలగించండి
### నాకు లెక్కలు రావు అంటూనే
### లెక్కల పాఠాలు చెప్పిన ఎమ్మెల్యే
### విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, చదువులపై తగిన శ్రద్ధ చూపించండి
### ఎమ్మెల్యేగా అన్ని వసతులు సమకూర్చుతా
### 10/10 సాధించండి

ధర్మసాగర్ నవంబర్ 30 (మేజర్ న్యూస్) పనిచేయని వారందరినీ తొలగించండి, విద్యార్థులకు వారి భద్రత, చదువు, ఆరోగ్యంపై సిబ్బంది అంతా శ్రద్ధ చూపెట్టాలి అని స్థానిక ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. శనివారం ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ శివారులోని కస్తూర్బా పాఠశాల/కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు కోరిన వసతులను అందిస్తా నాకు పదవ తరగతి విద్యార్థులు 10/10 రిజల్ట్స్ అందించాలని ఆయన విద్యార్థులతో అన్నారు. అన్నం ఉడకలేదని, ఆలుగడ్డ కూర ఉడకలేదని, క్యారెట్ బాగోలేదని , పెరుగు తోడు కుదరలేదంటూ, పనిచేయని చేతకానివారిని తొలగించాలంటూ ఆయన హుకుం జారీ చేశారు. పాఠశాలలో విద్యార్థినిలతో మమేకమై నాకు మ్యాథమెటిక్స్ రాదు అంటూనే షడ్భుజాకారం పై ఆయన విద్యార్థులకు విద్యాబోధన చేశారు. నాకు లెక్కలు రావు, నేను చదువు విడిచిపెట్టి రాజకీయాలకు వచ్చి చానా సంవత్సరాలు అవుతుంది అయినప్పటికీ మీకు విద్య బోధన చేస్తున్నాను చదివే ముఖ్యంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. కళాశాలలో విద్యార్థులు ఎం పి హెచ్ డబ్ల్యు ప్రాక్టికల్ క్లాసులకు ఎక్కడికి వెళుతున్నారు సెకండియర్ లో ఉన్న విద్యార్థులకు ఎలా విద్యా బోధన జరుగుతుందనే అంశాలపై విద్యార్థులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇంటర్మీడియట్లో ఎం పి హెచ్ డబ్ల్యు చేసిన పిదప ఎలాంటి ఉద్యోగాలు పొందవచ్చు అనే అంశాలపై ఉపాధ్యాయినితో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివినట్లయితే వారికి మంచి ప్రయోజనాలు ఉంటాయని బిఎస్సి నర్సింగ్ తో పాటుగా అనేక ఉద్యోగాలు సైతం లభిస్తాయని తెలిపారు. ఎం పి హెచ్ డబ్ల్యు విద్యార్థులు జిఎన్ఎమ్ ,ఏఎన్ఎం, బిఎస్సి నర్సింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఏఏ అంశాలపై నిష్ణాతులని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు .ఆర్ బి ఎస్ ,హెచ్ బీ టెస్ట్ , బిపి షుగర్ లెవెల్స్, ఐవీ ఫ్లూయిడ్స్, బెడ్ మెయింటెనెన్స్ తదితర అంశాలపై నిష్ణాతులుగా తెలిపారు. వీరంతా హనుమకొండలోని ప్రసూతి వైద్య కళాశాలకు తరచుగా వెళ్తుంటారని ఉపాధ్యాయురాలు ఎమ్మెల్యేకు తెలిపారు.

**పాఠశాలలో ఎలాంటి మేజర్ ఇష్యూస్ లేవు కడియం**

అన్నం ఉడకలేదు, పెరుగు తోడు కుదరలేదు, ఆలుగడ్డ ఉడకలేదు అన్న అంశాలు తప్ప పాఠశాలలో/కళాశాలలో ఇలాంటి మేజర్ ఇష్యూస్ లేవని కడియం శ్రీహరి కితాబులు ఇచ్చారు. కళాశాలకు మెయిన్ రోడ్డు నుండి లోపలి వరకు సిసి రోడ్డుతో పాటు రోడ్డుపై ఒకటి కళాశాల లోపల ఒకటి (ప్రహరీ లోపల) హైమాస్ లైట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రోడ్డు నుండి కళాశాల వరకు సిసి రోడ్డు వేసి విద్యుత్తు లైట్లను బిగిస్తామని ఆయన విద్యార్థులకు హామీ ఇచ్చారు. ప్రహరీ లోపల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడానికి ఎన్ఆర్ఈజీఎస్ క్రింద ఎంపీడీవో తక్షణమే పనులు చేయించాలని ఆయన సూచించారు. కళాశాల నుండి మెయిన్ రోడ్ వరకు 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు హైమాస్ లైట్లు తక్షణమే ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల నుండి వచ్చిన మరొక ఫిర్యాదు అయిన వేడి నీటి సమస్యను తీర్చాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పాఠశాలకు/కళాశాలకు గల సోలార్ వాటర్ పంప్ సిస్టం మరమ్మతులు చేయించి వారం రోజుల్లోగా వేడి నీళ్లను అందించాల్సిందిగా ఎమ్మెల్యే ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థినిలు 8 ,9 తరగతుల వారికి రోల్ మోడల్ గా ఉండాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో అనేక కళాశాల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతుందని దాని దృష్ట్యా మన పాఠశాలను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసమే ఈ తనికీలని ఆయన తెలిపారు. పాఠశాలకు చిన్నచిన్న రిపేర్ లపై రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల ప్రోగ్రాం క్రింద మరుగుదొడ్లు, పాఠశాల తరగతి గదిలో రిపేర్లు, తదితర అంశాలపై వారు దృష్టి సారిస్తారని అవి ఇప్పటికైనా పూర్తవుతాయని అన్నారు. పాఠశాల/కళాశాలలోని స్టోర్ రూమ్ లను తనిఖీ చేసిన సందర్భంగా కోడిగుడ్లు ప్రభుత్వం చెప్పినట్టుగా బరువు ఉన్న వాటినే తీసుకోవాలని కోరారు. బియ్యం స్టోర్ చేసిన గదిని పరిశీలించి సన్న బియ్యం వస్తున్నాయిగా అంటూ స్పెషల్ ఆఫీసర్ ని ప్రశ్నించారు. విద్యార్థులకు మంచి భోజనం మెనూ ప్రకారం అందించి 10 బై 10 రిజల్ట్ సాధించే దిశలో పదవ తరగతి విద్యార్థులకు సహకరించాలని ఆయన కోరారు. కడియం శ్రీహరి వెంట ఆర్డిఓ రమేష్ రాథోడ్, స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఎంపీడీవో అనిల్ కుమార్, అదనపు తాసిల్దార్ సతీష్, ఆర్ ఐ అనిత , ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్ లతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు

## సమగ్ర కుటుంబ సర్వే ఆన్ లైన్ సెంటర్ల పరిశీలించిన జడ్పీ సీఈవో





నర్సంపేట(చెన్నారావుపేట),సూర్య మేజర్ న్యూస్:సమగ్ర కుటుంబ సర్వే ఆన్ లైన్ సెంటర్లను వరంగల్ జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి పరిశీలించారు. చెన్నారావుపేట మండలంలో ఏర్పాటుచేసిన సమగ్ర కుటుంబ సర్వే ఆన్ లైన్ సెంటర్లను ఆయన పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట సిపిఓ గోవింద రాజన్, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కరించాలి ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్



నర్సంపేట(చెన్నారావుపేట),సూర్య మేజర్ న్యూస్:పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ చెన్నారావుపేట మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్ అన్నారు. శనివారం తహసిల్దార్ ఫణి కుమార్ కు తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రంను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టి, ఈ బీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేజీ నుండి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని అలాగే నాణ్యమైన ఉచిత వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలని ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరికి ఉపాధిని కల్పించాలని సాగునీటి సౌకర్యంతో పాటు ఒక ఎకరం వ్యవసాయ భూమిని అందించాలన్నారు. అర్హులైన వారందరికీ 200 గజాల స్థలాన్ని నాలుగు గదుల ఇంటిని నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల కమిటీ సభ్యులు మంతెన బాబు, కేశపాక వంశీ, పసునూరి సామేలు, పసునూరి రఘు, మంతెన రిత్విక్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్ పేటలో పౌర హక్కుల దినోత్సవం



నర్సంపేట(చెన్నారావుపేట),సూర్య మేజర్ న్యూస్:మండలంలోని ఖాదర్ పేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఎస్ఐ రాజేష్ రెడ్డిలు పాల్గొని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. జాతీయ పౌర హక్కుల పరిరక్షణ చట్టం గురించి తెలిపారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీలను చిన్న చూపు చూడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్, జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు గడ్డం సుభద్ర, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ, పంచాయతీ కార్యదర్శి నాసం వీరన్న, సీసీ మాణిక్యం, గిర్దావర్ రషీద్, జూనియర్ అసిస్టెంట్ అంజద్ ఖాన్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమా, గ్రామ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలకు భద్రాచలం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి నియామకం



మహబూబాబాద్ టౌన్,నవంబర్ 30, మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఒక సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమానికి భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త కో ఆర్డినేటర్ గా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ని నియమించడం జరిగింది.

# విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన



## ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య):-గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ ప్రశాంతనగర్ లోని తేజస్వి ఉన్నత పాఠశాల లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ముగింపు కార్యక్రమానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి ఈ ఓ డి వాసంతి అధ్యక్షత జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎం పీ డాక్టర్ కడియం కావ్య, అతిథులుగా నేషనల్ ఇన్నో వేషన్ ఫౌండేషన్ పరిశీలకు లు సుబ్రత్ కుమార్ పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ ఎం పీ డాక్టర్ కడియం కావ్య ఈ సందర్భంగా విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య దశ లోనే విద్యార్థుల లో ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. తమ ఆలోచన విధానాలకు విద్యార్థులు అడ్డుకట్ట వేయొద్దన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల దేశ రాజధాని ఢిల్లీ అల్లకల్లోలం అవుతున్నదని, ఇలాంటి సమస్యలకు పరిష్కారం విద్యార్థులు తమ నూతన ఆవిష్కరణల ద్వారా చేయాలని సూచించారు. కేవలం పాఠ్య పుస్తకాలు మాత్రమే చదవకుండా, జనరల్ నాలెడ్జ్ పెంపొందించే పుస్తకాలు, వార్తాపత్రికలు చదవాలని విద్యార్థులను కోరారు. తనకు ఎనిమిదవ తరగతి లో జీవశాస్త్రం బోధించిన ఉపాధ్యాయుని ప్రేరణతో తాను వైద్యురాలి ని కావాలనే బీజం పడిందన్నారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడలు, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం లాంటి అన్ని రంగాల లో నైపుణ్యం సాధించాలని కోరారు .సభాధ్యక్షత వహించిన డి ఈ ఓ హనుమకొండ డి వాసంతి మాట్లాడుతూ విద్యార్థుల లో శాస్త్రీయ ఆలోచనలు రేకెత్తించి వారిని భావిశాస్త్ర వేత్తలుగా తీర్చిదిద్దడానికి సైన్స్ ఫెయిర్లు దోహదపడతాయన్నారు. సృజనాత్మకతను జోడించి సమస్యల పరిష్కారానికి నూతన ఆవిష్కరణలు చేయాలని విద్యార్థులకు సూచించారు. అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) ఎ వెంకటరెడ్డి మాట్లాడుతూ గెలుపు, ఓటములను ప్రాతిపదికగా తీసుకోకుండా విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు ఈ కార్యక్రమంలో చివరిగా విజేతలకు ప్రశంసలు, జ్ఞాపికలను ముఖ్య అతిథి డాక్టర్ కడియం కావ్య, ఎన్ ఐ ఎఫ్ పరిశీలకులు సుబ్రత్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఎ వెంకట్ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. ఈ మూడు రోజు లు జరిగిన సైన్స్ ఫెయిర్ లో 55 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 5వేల విద్యార్థిని, విద్యార్థులు, సందర్శించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి ఎస్ శ్రీనివాస్ స్వామి, క్వాలిటీ కోఆర్డినేటర్ఏ శ్రీనివాస్, హనుమకొండ ఎం ఈ ఓ విజయ్ కుమార్, తేజస్వి పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పులలో వైభవంగా శ్రీరాముడి చైతన్య రథయాత్ర





దేవరుప్పుల నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య):శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలో హిందూ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో శ్రీరాముని రథయాత్ర వైభవంగా నిర్వహించారు. భక్తులు రథానికి హారతులు ఇచ్చి, పూలసరాలతో స్వాగతం పలికారు. జై శ్రీరామ్ నినాదాలతో గ్రామమంతా మారుమోగింది. రథయాత్ర అనంతరం ప్రసంగాలు, భజన కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమితి ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయ అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ అయ్యప్ప స్వాములు తీగల దయాకర్ గోడిశాల మల్లేష్ పల్సం నరసింహ వెంకన్న శివ భక్తులు కాసాని సత్యనారాయణ తోటకూరి పాండు కృష్ణ బెలితే నర్సయ్య జక్కుల గంగరాజు గ్రామ మహిళ భక్తురాలు విద్యార్థులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా



## ఏఐ ఎస్ఎఫ్ జనగామ జిల్లా కన్వీనర్ ఎండి యూనస్

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 30,మేజర్ న్యూస్(సూర్య): సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థి వ్యతిరేక వైఖరిని నిరసిస్తూవిద్యార్థి వామపక్ష సంఘాలు ఏఐఎస్ ఎఫ్,పీడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ ఇచ్చిన పాఠశాలల పిలుపు మేరకు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్ర పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల బంద్ శనివారం ప్రశాంతంగా జరిగిందని ఎఐఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండి యూనస్ తెలిపారు.ఈ సందర్భంగా యూనస్ మాట్లాడుతూవిద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా కొనసాగించిన సీఎం రేవంత్ రెడ్డికి విద్యావ్యవస్థపై పట్టులేదని అన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫాయిజాన్ తో అస్వస్థకు గురై ప్రాణాలు పోతున్న పట్టించుకోరా అని ప్రశ్నించారు. విద్యార్థులుఅస్వస్థకు గురౌతున్న వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు ,సాయి,
మహి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఎఫెక్ట్



తరిగొప్పుల నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)వరి కొయ్యలు కాల్చివేత అన్న కథనానికి మండల వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి శనివారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సమావేశం నిర్వహించి వరి కొయ్యలు కాల్చడం వల్ల జరిగే నష్టాన్ని రైతులకు కూలంకుషంగా వివరించారు దీని తోడు అలాగే కొయ్యల ఉంచి భూమిలో కలియ దున్నడం వల్ల వచ్చే లాభాల గురించి పూర్తి సమాచారాన్ని రైతులకు అవగాహన కల్పించారు.

## డాటా ఎంట్రీని పారదర్శకంగా నిర్వహించాలి -జిల్లా డిపిఓ





తరిగొప్పుల నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య) సంబంధిత అధికారులు డాటా ఎంట్రీని పారదర్శకంగా నిర్వహించాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తప్పవని జనగామ జిల్లా పంచాయతీ అధికారి అన్నారు శనివారం రోజున మండల కేంద్రంలోని డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమాచారాన్ని నమోదు చేస్తుండగా జిల్లా  పంచాయతి అధికారి పరిశీలించి మండలంలోని అధికారులందరూ ప్రభుత్వం సూచించిన విధంగా నమోదు చేయాలని, ఇప్పటివరకు ఎంత  సమాచార నిక్షిప్తం చేశారని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు అధికారులు ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ,మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి పరిశీలించి విద్యార్థులకు మంచి పోషకాలతో కూడిన  ఆహారాన్ని అందిస్తున్నారని ప్రభుత్వం విద్యార్థినీలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారితో నేలపైన కూర్చొని భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి  స్పెషల్ ఆఫీసర్ సునీత పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## రైతు పండగ మహాసభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు




దేవరుప్పుల నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య):పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన రైతు పండుగ మహాసభను విజయవంతం చేయడానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా విజయ డైరీ అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి కొడకండ్ల ఎఎంసి డైరెక్టర్ నల్ల సత్యనారాయణ దేవరుప్పుల మండల బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్ సీనియర్ నాయకులు బానోతు రామచంద్రునాయక్ చిన్నమడూర్ గ్రామ అధ్యక్షులు వంగ దశరథ ధర్మగడ్డ తండా గ్రామ అధ్యక్షులు భూక్య యాదన్న సినీయర్ నాయకులు భానోతు భాస్కర్ నాయక్ దౌపాటి రవి సీతారాంపురం గ్రామ అధ్యక్షులు రతన్ జీ గొల్లపల్లి గ్రామ అధ్యక్షులు తీగల వెంకన్న పారుపల్లి శ్రీను రాజేందర్ నాయక్ మల్లయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కేడర్‌లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన పల్లా

### దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ

### శ్రేణులకు పేరుపేరున ధన్యవాదాలు

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య):మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శు క్రవారం జనగామ జిల్లా కేంద్రంలో దీక్షాదివస్ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. 500 బైక్ లతో భారీ ర్యాలీగా దీక్షాస్థలానికి చేరుకొని ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారని అన్నారు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. పదవి త్యాగంతో ఉద్యమాన్ని మొదలుపెట్టి.. ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నేత కేసీఆర్ మాత్రమే అంటూ కేడర్‌లో ఉద్యమ స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు. కేసీఆర్ అంటే ఒక పేరు కాదు.. కేసీఆర్ అంటే ఒక పోరు అన్నారు. కేసీఆర్ దీక్ష స్ఫూర్తిగా మళ్లీ ఒకసారి సంకల్పం తీసుకొని కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నో అబద్ధపు హామీలు, ఆరు గ్యారంటీలు, నంగనాచి మాటలు చెప్పి కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో కళాకారుల ఆటపాట ఆకట్టుకున్నాయని, గిరిజనుల నృత్యాలు, కళాకారుల ఆటాపాట, ఉద్యమం నాటి పాటలు ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.

### మృతదేహాలకు నివాళులు

### కుటుంబాలకు ఆర్థిక సహాయం

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు





దేవరుప్పుల నవంబర్ 30 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన దండు రామనర్సయ్య ముదిరాజ్, చింత సోమలచమ్మ లుఅనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతూ మరణించిగా వారి పార్థివదేహాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం వేరువేరుగా సందర్శించి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వేరువేరుగా ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు అధ్యక్షుడు ఎల్లబోయిన గిరి యాదవ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి మహేష్ మాజీ సర్పంచ్ లు బిళ్ల.యాదవ రెడ్డి చింత సోమయ్య సీనియర్ నాయకులు మరాఠీ మల్లేష్ చింత లక్ష్మయ్య మహ్మద్ పాషా కంచర్ల నర్సింహులు మల్లేష్ యాకయ్య యువజన నాయకులు గుండె రమేష్ చింత పరుషరాములు గాదారి శ్రీకాంత్ ఉపేందర్ ఎల్లబోయిన గిరి యాదవ్ దండు రాజు చింత శేఖర్ పార్టీ కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్
### ఒకరిపై కేసు నమోదు



పరకాల రూరల్ నవంబర్ 30 మేజర్ న్యూస్: నడికుడ మండలం కంటత్మకూర్ గ్రామ ప్రధాన కూడలి వద్ద శనివారం ఉదయం  6 గంటలకు దామెర పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. ఎస్సై కొంక అశోక్ మాట్లాడుతూ అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ కమలాపురం మండలం వంగపల్లి గ్రామానికి చెందిన ఆకునూరి విజయ్ ట్రాక్టర్ టీఎస్ 03 %బిఎ% 0536 గల ట్రాక్టర్ తో కమలాపూర్ నుండి ఇసుక తీసుకొని  అక్రమంగా తరలిస్తుండగా కంటత్మకూరు బస్టాండ్ కూడలి వద్ద పట్టుకోవడం జరిగింది .ట్రాక్టర్ సీజ్ చేసి విజయ్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై కొంకా అశోక్ తెలియజేశారు.

### టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ధర్మసాగర్ నవంబర్ 30 (మేజర్ న్యూస్) టీఎస్ యుటిఎఫ్ ధర్మసాగర్ మండలం కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శివ రతన్ సింగ్ ప్రాథమిక పాఠశాల ధర్మసాగర్, బాలికలు పాఠశాల ధర్మసాగర్ ప్రధాన కార్యదర్శిగా సురేష్, వీటిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రకటించారు. శనివారం జరిగిన ఈ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించుకున్నట్లు ఉపాధ్యక్షులుగా గిరిధరాచార్యులు ,జిల్లా పరిషత్ ఉన్న పరీక్షల మలకపల్లి మహిళా ఉపాధ్యక్షురాలుగా కే రాజమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల కోశాధికారిగా గణేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మసాగర్ బాలికలు కార్యదర్శులుగా రవీందర్, ప్రాథమిక పాఠశాల ముప్పారం రవీందర్ రెడ్డి, యుపిఎస్ సోమదేవరపల్లి  పాఠశాల కిరణ్మయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురుగా ఎన్నికైనట్లు తెలిపారు.

## రుణమాఫీ పై రైతులు ఆందోళన చెందవద్దు

### -తరిగొప్పల మండల వ్యవసాయ శాఖ అధికారి

తరిగొప్పుల నవంబర్ 30 మేజర్ న్యూస్ (సూర్య)రైతు రుణమాఫీ 2024 సంబంధించి మూడు విడతల్లో  రైతులకు చెందిన రుణమాఫీ ఖాతాలో నిధులు జమ కాబడినవి. కొన్ని సాంకేతిక కారణాలు  బ్యాంకు ఖాతాలు సరిగా లేనివి, కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ నెంబర్లలో తప్పులున్నవి,  పాస్ బుక్ నెంబర్లు లేనివి, బ్యాంకు ఖాతాల్లో ఉన్న పేర్లతో ఆధార్లో ఉన్న పేర్లతో సరిపోని ఖాతాలు వంటి కారణాలవల్ల మరి కొంతమంది రైతులకు చెందిన రుణ ఖాతాల్లో నిధులు జమకాబడలేదు ఈ రైతులకు చెందిన విజ్ఞప్తులను ఫిర్యాదులను స్వీకరించడానికి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన ప్రత్యేక కౌంటర్లు రేపటి నుండి ఏర్పాటు చేసి రైతుల నుండి విజ్ఞప్తులను మరియు ఫిర్యాదులను తీసుకోవడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రెండు లక్షల పైబడి రుణం కలిగిన రైతులకు రెండు లక్షల పోగా మిగతా రుణం తిరిగి చెల్లించడానికి చాలామంది రైతులు సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ రైతులకు సంబంధించి ప్రభుత్వం నుండి రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ఆదేశాలు వెలువడతాయని అప్పటివరకు రైతులు వేచి చూడాలని రుణమాఫీకి సంబంధించి ఎలాంటి విజ్ఞప్తులు సమస్యలు సందేహాలు ఉన్న మండల వ్యవసాయ అధికారులు సంప్రదించాల్సిందిగా రైతులకు విజ్ఞప్తి చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి తెలిపారుగడువు లోపు రుణం పొందిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని జీవో నెంబర్ 567  ప్రకారం రైతులకు రుణమాఫీ అందుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక విజ్ఞప్తుల విభాగాన్ని సందర్శించి తమ ఫిర్యాదులను అందించాలని తరిగొప్పుల మండల రైతులకు అధికారులు సూచించారు